ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
గురువారం 10-09-2026 పేజీలు : 16



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి నీటి విడుదలపై వినతిపత్రం

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 9 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆర్మూర్ నియోజవర్గం పరిధిలోని పలు కీలక అభివృద్ధి పనులు పెండింగ్ సమస్యల పరిష్కారం మరియు సాగునీటి విడుదలపై ముఖ్యమంత్రికి ఒక సమగ్ర వినతి పత్రాన్ని సమర్పించారు. వినతి పత్రంలో ముఖ్యమైన డిమాండ్ ఆర్మూర్ మున్సిపల్ అభివృద్ధికి రూ. 100 కోట్లు ఆర్మూర్ మున్సిపల్ పట్టణాన్ని సర్వంగా సుందరంగా తీర్చిదిద్దడానికి మౌలిక వసతుల కల్పన కోసం 100 కోట్ల రూపాయలు ప్రత్యేకంగా నిధులను కేటాయించాలని కోరారు. మంజూరు చేసిన తక్షణమే అన్ని రకాల అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గుత్ప ఎత్తిపోతల పథకం నుండి నీటి విడుదల ప్రస్తుతం నడుస్తున్న ఖరీఫ్ పంటల సాగును దృష్టిలో ఉంచుకొని గుత్ప ఎత్తిపోతల పథకం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా తక్షణమే సాగునీటిని విడుదల చేయాలని కోరారు. పెండింగ్ పనుల పూర్తి నియోజకవర్గంలో సుదీర్ఘ కాలంగా నిలిచిపోయిన వివిధ అభివృద్ధి పనులను వెంటనే పున ప్రారంభించి పూర్తి చేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్లారు సీఎం రేవంత్ రెడ్డి సానుకూల స్పందన తెలిపారు ..ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి విజ్ఞప్తులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.

## సాగునీరు విడుదల...
# అన్నదాతల ఆనందం

- అలీసాగర్ ఎత్తిపోతల పథకం కింద కొస్లీ పంప్ హౌజ్ నుండి సాగునీటి విడుదల
- సాగునీటిని పొదుపుగా వినియోగించాలని సూచన
- ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డి
- 53793 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు



11 పేజీలో...

నిజామాబాద్ సెప్టెంబర్09:( విజన్ ఆంధ్ర) :నిజామాబాద్ జిల్లాలో ఖరీఫ్ లో సాగు చేసిన పంట పొలాలకు సాగునీరు అందించాలన్న రైతుల కోరిక మేరకు .. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిల కృషి ఫలితంగా గుత్పా, అలీ సాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది.

## నోటీసులు అందుకున్న వారు విచారణకు హాజరు కావాలి..

- అదనపు కలెక్టర్ చంద్రయ్య 2లో...

నోటీసులు అందుకున్న వారు విచారణకు హాజరు కావాలి..

- అదనపు కలెక్టర్ చంద్రయ్య 2లో...

## డ్రైనేజీ కూల్చివేతపై నోటీసులు



విజన్ ఆంధ్ర కథనంతో స్పందించిన అధికారులు

3 పేజీలో...

# అగ్నికి ఆహుతైన ఇల్లు..
## వృద్ధుడికి తీవ్ర గాయాలు

12లో...

- షార్ట్ సర్క్యూట్‌తో సంభవించిన ప్రమాదం
- రూ. 2 లక్షల ఆస్తి నష్టం: ఎస్సై రామన్ గౌడ్







చిన్నంబావి, సెప్టెంబరు 9:(విజన్ ఆంధ్ర) : విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు పూర్తిగా దహనమై ఓ వృద్ధుడు తీవ్రంగా గాయపడిన ఘటన వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం గూడెం గ్రామంలో బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానికులు, చిన్నంబావి ఎస్సై రామన్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. గూడెం గ్రామానికి చెందిన రోడ్డ బిచ్చన్న (70) ఇంట్లో నిద్రిస్తుండగా, ఆయన అల్లుడు సురేందర్, కుమార్తె

## బుగ్గ ఆలయంలో దొంగల బీభత్సం

- సీసీ కెమెరాలు ధ్వంసం.. హుండీకి కన్నం
- రూ.40 వేల నగదు అపహరణ..
- వాచ్మెన్ లేకపోవడంపై భక్తుల ఆగ్రహం

బెల్లంపల్లి, సెప్టెంబరు 9 విజన్ ఆంధ్ర :బెల్లంపల్లి సమీపంలోని

17 పేజీలో...



# ప్రజా ఉద్యమ వాదిగా కాళోజీ

మందమర్రి, సెప్టెంబర్ 9 (విజన్ ఆంధ్ర) : ప్రజల మనిషిగా, ఉద్యమ వాదిగా నిలిచిన కాళోజీ నారాయణరావుకు 'ప్రజాకవి' అనే బిరుదు లభించిందని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ గుర్తుచేశారు. బుధవారం ఆయన జయంతి వేడుకలను జీఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తోటి ఉద్యోగులతో కలిసి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఎస్ఓటుజిఎం లలిత్ ప్రసాద్, రమణ,సీఎంఓఏఐ జాయింట్ సెక్రెటరీ రవి,బాలాజీ భగవతి ఝా,ఖదీర్,సంతోష్ కుమార్,రాంబాబు,అశోక్,సత్యనారాయణ పాల్గొన్నారు.

# బోధన్‌లో ఘనంగా ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలు...



?బోధన్, సెప్టెంబర్09 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక, ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను బోధన్ పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ విజయకుమారి, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ ల చేతుల మీదుగా కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

?ప్రజా గొంతుక కాళోజీ తన రచనలు, కవితల ద్వారా నాటి నిజాం నిరంకుశ పాలనపై, అన్యాయాలపై నిరంతరం పోరాడిన ధీశాలి కాళోజీ అని కొనియాడారు. కాళోజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ తెలంగాణ భాషా సంస్కృతులను పరిరక్షించుకోవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో ఏఓ సాయిలు, మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, ఫ్లోర్ లీడర్ తూము శరత్ రెడ్డి, కౌన్సిలర్ ఆదినారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ ఇల్తెపు సాయన్నకు నివాళులు...

బోధన్, సెప్టెంబర్ 09(విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ జిల్లా సాలూర మండల కేంద్రానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ ఇల్తెపు చిన్న సాయన్న (94)ఇటీవల మృతి చెందారు. బుధవారం జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అబ్బగోని లక్ష్మీ నర్సయ్య గౌడ్ సాలూర గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ సర్పంచ్ చిత్రపటానికి పూలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సర్పంచ్ తన హయాంలో గ్రామాభివృద్ధికి విశేష కృషి చేశారని,ప్రజలకు నిరంతర అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని గుర్తు చేశారు. పీఆర్ టీయూ జిల్లా మాజీ అధ్యక్షుడు ఇల్తెపు శంకర్, కుమ్మన్ పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి, కుటుంబ సభ్యుడు కేజీ గంగారాం ఉన్నారు.



# నోటీసులు అందుకున్న వారు విచారణకు హాజరు కావాలి.. అదనపు కలెక్టర్ చంద్రయ్య



బెల్లంపల్లి, సెప్టెంబరు 9 విజన్ ఆంధ్ర : ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై బెల్లంపల్లిలో బుధవారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల అధికారులు సమావేశం నిర్వహించారు. అనంతరం క్షేత్రస్థాయి సిబ్బంది పర్యవేక్షకులతో సమావేశమై ప్రక్రియకు సంబంధించిన పలు అంశాలపై సమీక్షించి సూచనలు చేశారు.

పెండింగ్‌లో ఉన్న నోటీసుల పంపిణీ, క్షేత్రస్థాయి సిబ్బంది సమావేశాల నిర్వహణ, ఓటర్ల వివరాల్లో గుర్తించిన వ్యత్యాసాలు, పూర్వపు జాబితాతో సంబంధం నిర్ధారణ కాని ఓటర్ల వివరాల పరిశీలన, ఓటర్లలో అవగాహన కార్యక్రమాలు, జాబితా సవరణ గడువు పొడిగింపు తదితర అంశాలపై చర్చించారు. సవరించిన కాలపట్టిక ప్రకారం పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులు సూచించారు.

పత్రాలతో విచారణకు హాజరు కావాలి

ఓటర్ల వివరాల్లో వ్యత్యాసాలు లేదా పూర్వపు జాబితాతో సంబంధం నిర్ధారణ కాని అంశాలకు సంబంధించి నోటీసులు అందుకున్న వారు ఎన్నికల సంఘం సూచించిన 11 రకాల పత్రాల్లో ఏదైనా ఒక చెల్లుబాటు అయ్యే పత్రాన్ని వెంట తీసుకుని, నోటీసులో పేర్కొన్న తేదీన విచారణకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ చంద్రయ్య సూచించారు. సంబంధిత ఆధార పత్రాలను సమర్పించి విచారణ ప్రక్రియకు సహకరించాలని కోరారు.

ప్రజాప్రతినిధులు, క్షేత్రస్థాయి సిబ్బంది తమ పరిధిలోని ప్రజలకు ఈ విషయాన్ని తెలియజేసి, నోటీసులు అందుకున్న ప్రతి ఒక్కరూ నిర్ణీత తేదీన విచారణకు హాజరయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా పూర్తి చేసేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, క్షేత్రస్థాయి సిబ్బంది, పర్యవేక్షకులు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి తహసీల్దార్ కృష్ణ ,మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, డిప్యూటీ తహసిల్దార్, అధికారులు, బిఎల్ఓలు,ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అన్యాయాన్ని ఎదిరించడమే కాళోజీకి నిజమైన నివాళి

## ఎంఈఓ గజ్జెల కనకరాజు



దౌల్తాబాద్, సెప్టెంబర్ 9(విజన్ ఆంధ్ర): తెలంగాణ వైతాళికుడు, ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా పాఠశాలల్లో బుధవారం ఘనంగా నిర్వహించినట్లు మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు తెలిపారు. తెలంగాణ భాష, సాహిత్యం, సంస్కృతి పరిరక్షణతో పాటు ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు కాళోజీ చేసిన కృషి చిరస్మరణీయమని ఆయన పేర్కొన్నారు.

దౌల్తాబాద్ మండల పరిధిలోని తిర్మలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కాళోజీ జయంతి వేడుకల్లో ఎంఈఓ గజ్జెల కనకరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన ప్రజా చైతన్యం, సామాజిక స్పృహ, తెలంగాణ భాషా సాహిత్యానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ సమాజంలోని అన్యాయాలు, అసమానతలను ప్రశ్నిస్తూ ప్రజలను చైతన్యపరిచిన మహోన్నత వ్యక్తి కాళోజీ నారాయణరావు అని అన్నారు. ప్రజల సమస్యలను తన రచనల ద్వారా వెలుగులోకి తీసుకువచ్చి, సమాజంలో మార్పు కోసం తన కలాన్ని ఆయుధంగా మలిచారని తెలిపారు. అన్యాయాన్ని ఎదిరించి, సమాజంలో న్యాయం కోసం నిలబడటమే కాళోజీకి అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

విద్యార్థుల్లో తెలంగాణ భాష, సాహిత్యం, సంస్కృతిపై ఆసక్తిని పెంపొందించేందుకు పలు కార్యక్రమాలను నిర్వహించారు. కాళోజీ జీవితం, సాహిత్య ప్రస్థానం, తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర తదితర అంశాలపై విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహించారు. తెలుగు భాషపై పాటల పోటీలు నిర్వహించి విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించారు.అదేవిధంగా విద్యార్థులు ప్రదర్శించిన బండారి బసవన్న నాటకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నాటకం ద్వారా సామాజిక అంశాలను విద్యార్థులు చక్కగా ప్రదర్శించారు. విద్యార్థుల ప్రతిభను ఎంఈఓ గజ్జెల కనకరాజు అభినందించారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

కార్యక్రమంలో ఇన్‌చార్జి ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు నరేందర్, రజిని, నగేష్, మహేశ్వరి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకవి కాళోజీ ఆశయాలు స్ఫూర్తిదాయకం

## - బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు...



బెల్లంపల్లి, సెప్టెంబరు 9 విజన్ ఆంధ్ర : ప్రముఖ తెలంగాణ కవి, రచయిత, సామాజిక చైతన్యవేత్త, ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో కాళోజీ చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ దావా స్వాతి, కమిషనర్ తన్నీరు రమేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కమిషనర్ తన్నీరు రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల జీవన విధానం, సమస్యలు, ఆకాంక్షలు, సామాజిక పరిస్థితులను తన రచనల ద్వారా ప్రజలకు చేరువ చేసిన గొప్ప ప్రజాకవి కాళోజీ అని కొనియాడారు. అన్యాయం, అక్రమాలు, దోపిడీ, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా తన కలాన్ని ఆయుధంగా మలుచుకుని ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని తెలిపారు.

తెలంగాణ భాష, యాస, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కాళోజీ చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఆయన రచనలు నేటి తరానికి కూడా స్ఫూర్తినిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజల పట్ల బాధ్యత, సామాజిక స్పృహ, సమానత్వం, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలని సూచించారు. కాళోజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో కౌన్సిలర్లు, మేనేజర్ , డీఈ, ఏఈ, ఆర్ఓ,మున్సిపల్ అధికారులు, నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతితో పర్యావరణ పరిరక్షణకు పిలుపు

**- జీడిమెట్ల డిప్యూటీ కమిషనర్ చేతుల మీదుగా జై భక్త గణేశ్ సమితి ఉత్సవ పోస్టర్ ఆవిష్కరణ**

**- ప్రతి కుటుంబం మట్టి వినాయకుడిని పూజించాలి: డి. శంకర్ సింగ్**

జీడిమెట్ల, సెప్టెంబర్ 9: (విజన్ ఆంధ్ర); వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు మట్టి గణపతుల ప్రతిష్ఠాపనను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జై భక్త గణేశ్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న గణేష్ ఉత్సవాల పోస్టర్‌ను జీడిమెట్ల సర్కిల్-55 డిప్యూటీ కమిషనర్హౌ డి. శంకర్ సింగ్ ఆవిష్కరించారు.హౌఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ.. జై భక్త గణేశ్ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమం అభినందనీయమన్నారు. ఈ నెల 14న జరగనున్న వినాయక చవితి సందర్భంగా ప్రతి కుటుంబం మట్టి గణపతిని పూజించి, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. పర్యావరణానికి హాని కలగకుండా పండుగలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో లయన్ అన్నెం కోటిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ లయన్ జి. వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీమతి పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ కూల్చివేతపై నోటీసులు

**-విజన్ ఆంధ్ర కథనంతో స్పందించిన అధికారులు**



దౌల్తాబాద్,సెప్టెంబర్ 9(విజన్ ఆంధ్ర): మాచిన్‌పల్లి గ్రామంలో మురుగునీటి పారుదల కోసం ఏర్పాటు చేసిన డ్రైనేజీని కూల్చివేసి ఇంటి నిర్మాణం చేపడుతున్న వ్యవహారంపై పంచాయతీ అధికారులు స్పందించారు. దీనిపై విజన్ ఆంధ్రలో వచ్చిన కథనానికి స్పందించిన పంచాయతీ కార్యదర్శి శ్వేత.. ఇంటి యజమానికి నోటీసులు జారీ చేశారు. కూల్చివేసిన మురుగు కాలువను పునరుద్ధరించాలని, నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టాలని నోటీసులో పేర్కొన్నారు. మూడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించారు.

## తాపీ కార్మిక సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య....

బెల్లంపల్లి, సెప్టెంబరు 9 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి తాపీ కార్మిక సంఘం నూతన అధ్యక్షుడిగా సంకరి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా యెలగం శ్రీనివాస్ ఎన్నికైన సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా దుర్గం చిన్నయ్య నూతన అధ్యక్షుడు సంకరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి యెలగం శ్రీనివాస్‌లను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి అభినందించారు. తాపీ కార్మికుల సమస్యల పరిష్కారానికి సంఘం ఐక్యంగా కృషి చేయాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బండారి స్రవంతి , నాయకులు,బండారి ప్రవీణ్, తొంగల సత్యనారాయణ, నూనెటి సత్యనారాయణ, మాజీ ఉపాధ్యక్షుడు ఆవుల కొమురయ్య, సభ్యులు చంద్రయ్య, సురేష్, తిరుపతి, బుమయ్య, రమేష్, సతీష్, కుమార్, మల్లేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు



# ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లో వినయ్ కుమార్ రెడ్డి గారి ఆదేశాలతో ధర్నా.

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 9 ( విజన్ ఆంధ్ర) తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గౌరవనీయులు గడ్డం ప్రసాద్ గారి మీద మరియు వారి మాతృ మూర్తి మీద బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తా తా మధుగారు అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నాయకులు తెలంగాణ అసెంబ్లీ గేటు ముందు అనుచితంగా ప్రవర్తించి రాజ్యాంగ విరుద్ధంగా అత్యున్నత స్థానంలో ఉన్న గౌరవనీయులైన స్పీకర్ గడ్డం ప్రసాద్ గారిని దూషించి నిర్లక్ష్యంగా ప్రవర్తించినందుకు వారి యొక్క ప్రవర్తనకు నిరసనగా.
ఆర్మూర్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి బాబా గౌడ్ గారు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి గారు నిజామాబాద్ జిల్లా వెల్మల్ గోపి గారు ఆర్మూర్ పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ రఘు గారు మరియు ఆర్మూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగరాజు గారి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ యొక్క దుర్నీతిని దుర్మార్గా న్ని రాజ్యాంగ విరుద్ధంగా వారు చేస్తున్న ఆగడాలని 10 సంవత్సరాల కాలంలో వారు చేసిన అవినీతి అహంకారం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి అధోగతి చేసినందుకు ముక్తకంఠంతో నిరసన వ్యక్తం చేశారు. వారి తోపాటు నిజామాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ మారా చంద్రమోహన్ రెడ్డి గారు ఆర్మూర్ పట్టణ కౌన్సిలర్లు



గంగోలి గారు ప్రసాద్ గారు సృజన్ గారు జో శ్రీను గారు డార్లింగ్ రమేష్ గారు భూపేందర్ గారు సడక్ వినోద్ గారు పిసిసి స్పోక్స్ పర్సన్ ప్రవీణ్ గారు నందిపేట మండలం కాంగ్రెస్ అధ్యక్షులు దూడ వెంకటేష్ గారు మాక్లూర్ మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు దయాకర్ రావు గారు నందిపేట్ మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మంద మహిపాల్ గారు పిసిసి మాజీ కార్యదర్శి శ్రీనివాస్ గారు కాంగ్రెస్ నాయకులు గంగాధర్ గౌడ్ గారు దామోదర్ గారు శ్యామ్ గౌడ్ గారు ఏలియా రెడ్డి గారు మోసిన్ గారు శ్రీకాంత్ గారు రవికాంత్ రెడ్డి గారు కలిగొట శ్రీనివాస్ గారు గుప్త శశి గారు పహీం గారు కల్లెడ శ్రీను గారు మోసిన్ గారు బబ్లు గారు తదితర ఆర్మూర్ పట్టణ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనార్టీ నాయకులు సర్పంచులు అధ్యక్షులు కార్యకర్తలు అనుచరులు అభిమానులు భారీగా పాల్గొని ముక్తకంఠంతో నిరసన వ్యక్తం చేశారు.

# అడవిపంది వేటగాళ్లపై అటవీశాఖ కేసులు

**- ముందస్తు సమాచారంతో పట్టుకున్న అధికారులు**

బెల్లంపల్లి, సెప్టెంబరు 9: విజన్ ఆంధ్ర :అడవిపందిని వేటాడి చంపి, మాంసాన్ని విక్రయించేందుకు ప్రయత్నించిన ముగ్గురిపై అటవీశాఖ అధికారులు కేసులు నమోదు. బెల్లంపల్లి రేంజ్ పరిధిలోని ధర్మారావుపేట సెక్షన్, బీట్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది.
బెల్లంపల్లి రేంజ్ అధికారి సీహెచ్. పూర్ణచందర్ తెలిపిన వివరాల ప్రకారం..
అటవీశాఖ అధికారులకు అందిన ముందస్తు సమాచారంతో వెంటనే రంగంలోకి దిగిన సిబ్బంది కాసిపేట మండలం బుగ్గగూడ గ్రామ సమీపంలోని పత్తిచేనులో గాలింపు చేపట్టారు. ఈ సందర్భంగా సంకుర్తల శ్రీకాంత్ వద్ద అడవిపంది మాంసం లభించడంతో పట్టుకున్నారు. విచారణలో అడవిపందిని వేటాడి చంపినట్లు శ్రీకాంత్ అంగీకరించినట్లు అధికారులు తెలిపారు.
మాంసం కొనుగోలు చేసేందుకు వచ్చిన శ్రీనివాస్, రంజిత్ అక్కడ ఉన్నట్లు విచారణలో వెల్లడైంది. ముగ్గురూ నేరాన్ని అంగీకరించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు ముగ్గురిపై సంబంధిత అటవీ




చట్టాల కింద కేసులు నమోదు చేసినట్లు బెల్లంపల్లి రేంజ్ అధికారి సీహెచ్. పూర్ణచందర్ తెలిపారు. వన్యప్రాణుల వేటకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు..

**తెలంగాణ గర్వించదగ్గ మహనీయుడు కాళోజి నారాయణరావు**

నస్పూర్ (మంచిర్యాల),సెప్టెంబర్ 09 (విజన్ ఆంధ్ర): బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కాళోజీ నారాయణరావు జయంతి వేడుకల్లో భాగంగా తెలంగాణ గర్వించదగ్గ మహనీయుడు కాళోజి నారాయణరావు అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు తో కలిసి హాజరై కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ప్రతిధ్వనిగా కాళోజి నారాయణరావు తెలంగాణ ప్రజలందరికీ సుపరిచితులని, తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమమే ఊపిరిగా జీవించాడని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కాళోజీ జయంతి రోజున తెలంగాణ భాషా దినోత్సవంగా వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. అంతేకాక విద్యార్థి దశలోనే నిజాంను ఎదిరించి తెలంగాణలో విద్యా వ్యాప్తికి కృషి చేశారని, తన రచనలతో ప్రజలను చైతన్య పరుస్తూ ఆదర్శంగా నిలిచారని అన్నారు. కాళోజీ



నారాయణరావు బహు బాషా కోవిదులు అని, కవిగా, రచయితగా తెలుగుతో పాటు వివిధ భాషలలో హ్యూమన్ రైట్స్, కుల వివక్ష లేని సమాజంపై రచనలు చేశారని తెలిపారు. మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా అందరూ కృషి చేయాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ రావు దేశ్ పాండే, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పోషక విలువలు కలిగిన ఆహారం ఎంతో మేలు

మందమర్రి, సెప్టెంబర్ 9 (విజన్ ఆంధ్ర) : ప్రతి ఒక్కరు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలని రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి డివైసీఎంవో మధుకుమార్ తెలిపారు. స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రిలో పోషక ఆహారం అలవాట్లపై అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. మానసిక ఆరోగ్యం, ఆరోగ్యకరమైన జీవన విధానంపై సిబ్బందికి వివరించారు. సీనియర్ పిఓ మదార్ సాహెబ్, విజయలక్ష్మి,శ్రీనివాస్, పారామెడికల్ సిబ్బంది,యూనియన్ నాయకులు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కాళోజి జయంతి వేడుకలు ఘనంగా


### మండల పరిషత్ కార్యాలయంలో ఘన నివాళులు



మల్హర్, సెప్టెంబర్ 9విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచర్ల లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రముఖ కవి, ప్రజాకవి శ్రీ కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ మల్లికార్జున్ రెడ్డి, ఏపీఓ గిరి హరీష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురు వందనం ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

మర్పుక్ సెప్టెంబర్ 08,(విజన్ ఆంధ్ర ) : లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 డి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాన్ని మంగళవారం నాడు రవీంద్రభారతి లో నిర్వహించారు.గురు వందనం లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్పుక్ తెలుగు ఉపాధ్యాయురాలు డాక్టర్.లావణ్య,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాములపర్తి జీవశాస్త్ర ఉపాధ్యాయులు వి.శ్రీనివాస్ రెడ్డి,ప్రాథమికోన్నత పాఠశాల ఎర్రవల్లి ఉపాధ్యాయులు ఏ.కనకరావు లు ఉత్తమ ఉపాధ్యాయుగా ఎంపికైన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు.వీరికి పిఆర్టియు మర్పుక్ మండల పక్షాన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియూ మర్పుక్ మండల అధ్యక్షులు ఎన్.రామకృష్ణారెడ్డి,ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్,ఉపాధ్యాయులు వెంకటేశం తదితరులు ఉన్నారు.



## ఎస్ఐఆర్ పేరుతో ప్రజలను ఇబ్బందులు కలిగించొద్దు:ఎంసీపీఐయూ పసులేటి వెంకటేష్..



బెల్లంపల్లి, సెప్టెంబరు 9 విజన్ ఆంధ్ర : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయొద్దని ఎంసీపీఐయూ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం బెల్లంపల్లి పట్టణంలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై ప్రభుత్వం ఒక విధంగా సూచనలు ఇస్తుంటే, క్షేత్రస్థాయిలో కొందరు బూత్ స్థాయి అధికారులు మరో విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

ప్రభుత్వం సూచించిన 11 రకాల పత్రాల్లో ఏదైనా ఒకటి సమర్పిస్తే సరిపోతుందని చెబుతున్నప్పటికీ, కొందరు బూత్ స్థాయి అధికారులు అదనంగా ఆధార్ కార్డు, పాన్ కార్డు తదితర పత్రాలు తీసుకురావాలని కోరుతున్నారని తెలిపారు. దీంతో ప్రజలు అయోమయానికి గురవుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే పత్రాలను స్వీకరించేలా బూత్ స్థాయి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని వెంకటేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్ పాల్గొన్నారు.

## ప్రజాకవి కాళోజీ ఆశయాలు స్ఫూర్తిదాయకం...

### - తాటిగూడలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం..

బెల్లంపల్లి సెప్టెంబర్ 9 విజన్ ఆంధ్ర : కాసిపేట మండలం తాటిగూడ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి సర్పంచ్ మడావి వెంకటేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేష్ మాట్లాడుతూ.. తెలంగాణ మాండలికానికి, ప్రజల భాషకు కాళోజీ విశిష్టమైన గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా నిర్వహించడం గర్వకారణమన్నారు. అన్యాయాలు, అక్రమాలను ప్రశ్నిస్తూ కాళోజీ తన కలంతో నిరంతరం ప్రజల పక్షాన పోరాడారని కొనియాడారు.



తెలంగాణ భాష, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందన్నారు. యువత కాళోజీ రచనలు, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ, పంచాయతీ సిబ్బంది, మాజీ ఉపసర్పంచ్ తమ్మినేడి, శ్యామ్ శేఖర్, బుర్ర ప్రకాష్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పబ్లిక్ పాఠశాల లో తెలంగాణ భాషా దినోత్సవం

?మర్పుక్ సెప్టెంబర్ 09,(విజన్ ఆంధ్ర ) : ప్రజాకవి, పద్మవిభూషణ్ శ్రీ కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని బుధవారం నాడు తెలంగాణ పబ్లిక్ స్కూల్లో 'తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు' అట్టహాసంగా నిర్వహించబడ్డాయి.పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థినీ విద్యార్థులు,ఉపాధ్యాయులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి తెలుగు ఉపాధ్యాయులు కృష్ణవేణి,పద్మజ నేతృత్వం వహించారు.కాళోజీ జయంతి సందర్భంగా విద్యార్థులకు తెలంగాణ భాషా సౌందర్యం, కాళోజీ సాహిత్యం మరియు ఆయన పోరాట పటిమ గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.సాంస్కృతిక నృత్యాలు:తెలంగాణ సంస్కృతి, భాషా గొప్పతనాన్ని ప్రతిబింబించే జానపద నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఏకపాత్రాభినయం వైవిధ్యమైన వేషధారణలు (గెటప్స్): తెలంగాణ ప్రముఖులు, కవుల వేషధారణల్లో విద్యార్థులు మెరిసిపోయి వేడుకలకు ప్రత్యేక శోభను తెచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం మాట్లాడుతూ "మన మాతృభాష అయిన తెలంగాణ మాండలికాన్ని, సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందని,కాళోజీ అక్షర స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలి'' అని పిలుపునిచ్చారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన తెలుగు ఉపాధ్యాయులు కృష్ణవేణి, పద్మజ లను పాల్గొన్న విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం అభినందించారు.ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు డి.శ్రీనివాస్, శ్రీవిద్య, సుజాత, ఓంకార్ రాధాకృష్ణ,తుమ్మ కుమార్, ప్రత్యూష ,శ్రీకాంత్, రమ్య, వై.సంధ్య, సంతోషి కుమారి, అనుష,ప్రియాంక,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## రబింద్ర పాఠశాలలో ఘనంగా తెలంగాణ తెలుగు భాషా దినోత్సవం

ముధోల్, సెప్టెంబర్ 9: విజన్ ఆంధ్ర ముధోల్: మండలం లోని రబింద్ర పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల తెలుగు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పద్యాలు, పాటలు, గేయాలు ఆలపించి అందరినీ ఆకట్టుకున్నారు.

తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా మహాకవి, ప్రజాకవి కాళోజీ నారాయణరావు సేవలను స్మరించుకున్నారు. కాళోజీ జన్మదినమైన సెప్టెంబర్ 9ను తెలంగాణ తెలుగు భాషా దినోత్సవంగా నిర్వహిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ సాయినాథ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి వాటి పరిష్కారం కోసం పోరాడిన మహాకవి కాళోజీనారాయణరావు అని అన్నారు. భాష ప్రజలకు అర్థమయ్యే విధంగా ఉండాలని కాళోజీ ఆకాంక్షించారని, తెలుగు భాష అభివృద్ధికి ఆయన విశేష కృషి చేశారని పేర్కొన్నారు. వివక్ష ఎక్కడ ఉన్నా కాళోజీ నిరంతరం పోరాడారని తెలిపారు.




తెలుగు భాష ఎంతో మధురమైనదని, అనేక సాహిత్య ప్రక్రియలతో కూడిన గొప్ప భాష అని ప్రిన్సిపాల్ సాయినాథ్ అన్నారు. ప్రతి ఒక్కరూ తమ మాతృభాషపై పట్టు సాధించి, తెలుగు భాషను గౌరవించాలని సూచించారు. కాళోజీ చేసిన సేవలు, త్యాగాలను స్మరించుకోవడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థినుల పట్ల ఉపాధ్యాయుడి అనుచిత వాఖ్యలు? - ప్రభుత్వ పాఠశాలలో ఘటన.. చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల డిమాండ్

కుకునూరుపల్లి, సెప్టెంబర్ 09,విజన్ ఆంధ్ర : మండల పరిధిలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు విద్యార్థినుల పట్ల అత్యంత అభ్యంతరకరమైన పదజాలాన్ని ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. విద్యార్థినులను ఉద్దేశించి అసభ్యకరమైన పదాలు మాట్లాడుతున్నట్లు ఆరోపణలు రావడంతో తల్లిదండ్రులు, విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గదర్శకులుగా ఉండాల్సిన సమయంలో ఇలాంటి భాషను ఉపయోగించడం సరికాదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా బాలికల పట్ల గౌరవప్రదమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత పాఠశాల యాజమాన్యం, సంబంధిత అధికారులపై ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. ఈ వ్యవహారంపై విద్యాశాఖ అధికారులు సమగ్రంగా విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థినుల భద్రత, గౌరవానికి ఎలాంటి భంగం కలగకుండా అధికారులు వెంటనే స్పందించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## కరాటే పోటీల్లో కె డి ఆర్ అకాడమీ హవా



జాతీయ స్థాయి కరాటే పోటీల్లో భాగంగా టైకా ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ 2026 ఆదివారం గచ్చిబౌలి స్టేడియంలో నిర్వాహకులు అశోక్ అద్వర్యం లో అట్టహాసంగా జరిగాయి. వివిధ జిల్లాల నుండి ఔత్సహికులు పోటీల్లో పాల్గొని తమ తమ ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి తెలంగాణ హై కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి గౌరవ ప్రవీణ్ కుమార్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల్లో కరాటే, టైక్వాండో లాంటి మార్షల్ ఆర్ట్ ఆరోగ్యానికి ఎంతో దోహద పడటమే కాకుండా ఆపద సమయాల్లో తమకు తామగా రక్షించు కోవటం లేదా ఇతరులు ఆపదలో ఉన్నప్పుడు రక్షించటం లాంటి వాటికీ ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేసారు. ముఖ్యంగా బాలికలకు చిన్ననాటి నుండి ఈ కరాటేలో శిక్షణ ఇచ్చి మన తెలంగాణ ముద్దు బిడ్డ ఎరవెల్లి అంజనా ను తయారు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేసారు. కె డి ఆర్ సంస్థ ఈ విషయం ఆదర్శనంగా నిలుస్తుందని కొనియాడారు. బాల బాలికలకు మార్షల్ ఆర్ట్లో తగు శిక్షణాలను ఇస్తూ ఎంతో మందికి ఉపాధి కూడా కల్పించిందని సంస్థ యజమాని మరియు శిక్షకుడు కె దయాకర్ రావుని అభినందించారు. సినీ హీరో సుమన్ కూడా ఈ కార్యక్రమానికి ముఖ్యఅథిదిగా పాల్గొని ఔత్సహికులకు బహుమతులను ప్రదానం చేసాడు. కె డి ఆర్ హబ్సిగూడ శాఖ బాల బాలికలు పెద్దఎత్తున పథకాలు సాధించి విజేతలు గ నిలిచిన విశాల్ మరియు విహాన్‌లు బంగారు పతకం సాదించగా సాన్విత, అలీ, ధ్యాన్ మరియు నిరవ్‌లు వెండి పతకాలను సాధించారు అయాన్ కాంస్యం పతకంను గెలుపొందాడు. ఈ కార్యక్రమంలో పిల్లలతో పాటు తల్లిదండ్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలి



నస్పూర్(మంచిర్యాల), సెప్టెంబర్ 09(విజన్ ఆంధ్ర ) : వానాకాలం 2026-27 సీజన్‌కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోళ్లకు ముంద స్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పౌర సరఫరాలు, వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.

ముఖ్యమైన ఆదేశాలు:

కేంద్రాల ఎంపిక: వర్షపు నీరు నిలవని ఎత్తైన, అనుకూలమైన ప్రాంతాల్లోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి.

గోదాముల లభ్యత: ధాన్యం నిల్వకు అవసరమైన గోదాములను ముందే గుర్తించి సిద్ధం చేసుకోవాలి.

రైతులకు అవగాహన: ధాన్యం నాణ్యతా ప్రమాణాలు, కొనుగోలు విధానంపై మండల వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలి. మౌలిక వసతులు: మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో కేంద్రాల వద్ద అవసరమైన అన్ని సదుపాయాలను సమకూర్చాలి. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కొనుగోలు ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్‌సీ నిధులు.. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

## అసెంబ్లీ ముట్టడికి సర్పంచుల సంఘం పిలుపు.. సంగారెడ్డి జిల్లా జేసీసీ అధ్యక్షుడు వినోద్ రాథోడ్ హౌస్ అరెస్ట్



కొండాపూర్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 9 : ఎస్ఎఫ్‌సీ నిధులను వెంటనే విడుదల చేయడంతో పాటు మాజీ సర్పంచులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సర్పంచుల సంఘం చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా సంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం జేసీసీ అధ్యక్షుడు వినోద్ రాథోడ్‌ను కొండాపూర్ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులు విడుదల కాకపోవడంతో సర్పంచులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టి అప్పులు చేసిన మాజీ సర్పంచులకు ఇప్పటికీ బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో ఆర్థికంగా తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు.

ఎస్ఎఫ్‌సీ నిధుల విడుదల, మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లుల చెల్లింపుపై ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని సర్పంచుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపేందుకు సిద్ధమైన నాయకులను హౌస్ అరెస్ట్ చేయడం సరికాదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

నిధులు విడుదల చేసే వరకు.. పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు పోరాటం ఆగదు" అని సర్పంచుల సంఘం నాయకులు స్పష్టం చేశారు.వెంటనే స్పందించి గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసి, మాజీ సర్పంచుల బకాయిలను చెల్లించాలని కోరారు.

# కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై పోలీస్ స్టేషన్‌లో బిఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు




పెద్ద శంకరంపేట:సెప్టెంబర్ 9: విజన్ ఆంధ్ర: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ పెద్ద శంకరంపేట మండల (బిఆర్ఎస్) పార్టీ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు,

ఈ సందర్భంగా( బిఆర్ ఎస్) నాయకులు మాట్లాడుతూ... బాధ్యతాయుతమైన పదవిలో ఉండి కేసీఆర్ గారిపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం, ఆయన చావును కోరుకునేలా మాట్లాడటం తీవ్రంగా ఖండించదగిన విషయమన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు తెలంగాణ రాష్ట్ర పరువును మంటగలిపేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరెవరూ కూడా ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా, రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సదరు ఎమ్మెల్యేపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, సురేష్ గౌడ్, మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, మాణిక్ రెడ్డి , భూత్కూరి సుభాష్, మాజీ వైస్ ఎంపీపీ రమేష్, మాజీ సొసైటి వైస్ చైర్మన్ అంజయ్య, వెంకట్ రెడ్డి , మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ అశోక్, చంద్రకాంత్, అంబటి వెంకటేశం, నాందేడ్ శివకుమార్, సిద్ధు, అశ్విన్, మంగళి యాదగిరి, జైరాజ్, ప్రణయ్, దశరథ్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎడ్లపల్లిలో వికసిత్ గ్రామ ప్రణాళికపై గ్రామ సభ

## - సర్పంచ్ జంగిడి శ్రీనివాస్



మల్హర్, సెప్టెంబర్ 9 విజన్ ఆంధ్ర : మండలంలోని ఎడ్లపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ అధ్యక్షతన వీబీ–గ్రామ్–జీ పథకంలో భాగంగా వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక తయారీపై బుధవారం గ్రామ సభ నిర్వహించారు.గ్రామ అభివృద్ధికి అవసరమైన అంశాలు, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికపై గ్రామ సభలో చర్చించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేల్పుల రమేష్, వార్డు సభ్యులు, టీఏ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పక్షవాతంతో నడవలేని పరిస్థితుల్లో ఉన్న వారికి పెన్షన్ మంజూరు చేయాలి

## - మండల సమావేశంలో అధికారులకు విన్నవించిన పందిళ్ళ గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 9 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల గ్రామపంచాయతీ అభివృద్ధి కార్యక్రమాల సామర్థ్యం పెంపుపై ప్రతి 45 రోజులకు ఒకసారి నిర్వహించే సమావేశం హుస్నాబాద్ స్పెషల్ ఆఫీసర్ కొండారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో డివిజన్, మండల అధికారులతో పాటు మండలంలోని గ్రామ సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. గ్రామము సర్పంచులు గ్రామాల్లోని వివిధ సమస్యలను మండల అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా పందిళ్ల గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ మాట్లాడుతూ పందిళ్ళ గ్రామంలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తేవడంతో పాటు ప్రతి గ్రామంలో పక్షవాతంతో అనారోగ్యానికి గురైన వాళ్ళు చాలా మంది బాధపడుతున్నారని వైద్య ఖర్చులకి ఆర్థికంగా చితికిపోతున్నారని పక్షవాతంతో బాధపడుతున్నారన్నారు.

పక్షవాతంతో నడవలేని పరిస్థితిలో ఉన్నారని వారికి కూడా ఆసరా



పెన్షన్ వర్తించేలా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం కృషి చేయాలని అధికారులకు విన్నవించారు.దీంతో పక్షవాతంతో బాధపడుతున్న వేలాది కుటుంబాలకు లబ్ధి చేకూర్చుతుందన్నారు.ఈ సమావేశంలో ఎంపీడీవో సురేష్, ఏఎంసి చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య ఆత్మ చైర్మన్ జంగాపల్లి ఐలయ్య మండల అధికారులు మండలంలోని గ్రామ సర్పంచులు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# క్యాతన్ పల్లిలో కాళోజి జయంతి వేడుకలు

మందమర్రి, సెప్టెంబర్ 9 (విజన్ ఆంధ్ర) : మండల కేంద్రంలోని క్యాతన్ పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావుకు జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కమిషనర్ మురళీకృష్ణ,చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి, కౌన్సిలర్లు,సిబ్బందితో కలిసి కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రజాకవి కాళోజీ సేవలను కమిషనర్, చైర్ పర్సన్ గుర్తు చేశారు. ఏఈ ఆశ్రిత్,వార్డు కౌన్సిలర్లు,మున్సిపల్ ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాకవి కాళోజీ నారాయణరావు 112 వ జయంతి వేడుకలు

## చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి..



మరిపెడ , విజన్, ఆంధ్ర : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కార్యాలయంలో ప్రజాకవి కాళోజీ 112వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి తో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి హాజరై కాళోజీ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ.. ప్రజా కవి కాళోజీ తెలంగాణ ఆత్మను ,ప్రజల జీవనాన్ని, సామాజిక స్పృహను తన కవిత్వంలో ప్రతిబింబించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు, తెలుగు మాత్రమే కాకుండా ఉర్దూ, హిందీ, ఆంగ్లం తదితర భాషల్లో కూడా కవితలు రచించిన బహు భాష పండితుడిగా కాళోజీ నిలిచారని తెలిపారు, జీవితాంతం మానవత విలువలను ఆచరించిన కాళోజీ ,మరణ అనంతరం కూడా తన అవయవాలను దానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు, కాళోజీ ఆశయాలు, మానవత దృక్పథం, సామాజిక న్యాయం కోసం చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జాటోతు సురేష్,మెరుగు రాము,కాంతమ్మ కరణ్ సింగ్,పానుగోతు రాములు, గంట్ల గౌతమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ తాజోద్దీన్, గుగులోత్ లచ్చిరాం,గంట్ల మహిపాల్ రెడ్డి, మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టాల నుంచి సేవా పథంలో శంబూ ప్రస్థానం

## -బాలల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా 25 ఏళ్లుగా సేవలు

## - ఆర్టీసీ ఉద్యోగంతో పాటు సామాజిక చైతన్య కార్యక్రమాలు

నార్నూర్, సెప్టెంబర్(విజన్ ఆంధ్ర ):పేదరికాన్ని ఓటమిగా కాకుండా సవాలుగా స్వీకరించి.. కష్టాలను అధిగమిస్తూ సామాజిక సేవా రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న వ్యక్తి జాదవ్ శాంబశివరావు (శంబూ)నార్నూర్ మండలం తాడిహత్నూర్ గ్రామంలోని నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన ఆయన.. చిన్ననాటి నుంచే ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూనే పట్టుదలతో విద్యను కొనసాగించారు. తాను ఎదుర్కొన్న కష్టాలు మరొకరి జీవితంలో పునరావృతం కాకూడదనే సంకల్పంతో బాలల హక్కుల పరిరక్షణకు శ్రీకారం చుట్టారు.

2001లో సేవా ప్రస్థానం

సమాజంలోని పేద, దళిత, గిరిజన, అట్టడుగు వర్గాల పిల్లల పరిస్థితులను గమనించిన శాంబశివరావు 2001లో హైదరాబాద్‌కు చెందిన ఎం.వి. ఫౌండేషన్ సహకారంతో బాలల హక్కుల పరిరక్షణ కార్యక్రమాల్లో అడుగుపెట్టారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బడికి దూరమైన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, ప్రతి చిన్నారికీ విద్య అందేలా చూడటం వంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.

పలు రాష్ట్రాల్లో సేవలు

సేవా పరిధిని క్రమంగా విస్తరించుకుంటూ బీహార్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ తదితర ప్రాంతాల్లో వివిధ స్వచ్ఛంద సంస్థలు, సామాజిక సంస్థలతో కలిసి పనిచేశారు. మధ్యప్రదేశ్‌లోని బుందేల్‌ఖండ్ ప్రాంతంలో సర్వశిక్షా అభియాన్ కార్యక్రమంలో బ్రిడ్జ్ కోర్స్ ట్రైనర్‌గా సేవలందించారు. బడికి దూరమైన పిల్లలను విద్యా వ్యవస్థలోకి తీసుకురావడంతో పాటు తల్లిదండ్రులకు విద్య ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.

ఎన్‌సీపీసీఆర్ కార్యక్రమాల్లో కీలక పాత్ర

2010 నుంచి 2013 వరకు న్యూఢిల్లీ కేంద్రంగా పనిచేసే జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (చీజూజా=)కు సంబంధించిన



'బాల్ బంధు' కార్యక్రమాల్లో ఈస్ట్ చంపారన్, నేపాల్ సరిహద్దు ప్రాంతంలో సుమారు మూడేళ్లు పనిచేశారు. ఈ సమయంలో బాలల హక్కులు, బాలల రక్షణ, విద్యా హక్కులు, బడికి దూరమైన పిల్లల సమస్యలపై క్షేత్రస్థాయిలో పనిచేశారు.

ఆర్టీసీలో ఉద్యోగం.. సేవలో కొనసాగింపు

2015లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ు+ూ=ుజ)లో ఉద్యోగం పొందిన శాంబశివరావు ప్రస్తుతం ఆదిలాబాద్ డిపోలో విధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ డిపో, రీజినల్, రాష్ట్ర స్థాయి అధికారుల నుంచి ప్రశంసలు, అభినందనలు అందుకున్నారు. ఉద్యోగంతో పాటు తనకు లభించే ఖాళీ సమయాన్ని సామాజిక సేవకు కేటాయిస్తున్నారు.

గ్రామాల్లో బాలల కోసం చైతన్యం

ఆదిలాబాద్ జిల్లాలోని పలు గ్రామాల్లో పర్యటిస్తూ బాలల హక్కుల పరిరక్షణ కమిటీల ఏర్పాటు, పిల్లల సమస్యల గుర్తింపు, తల్లిదండ్రులకు అవగాహన, పాఠశాలల్లో పిల్లల కొనసాగింపుపై చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసులు, ఉపాధ్యాయులు, మహిళా సంఘాలు, సామాజిక కార్యకర్తలను భాగస్వాములను చేస్తూ బాలల రక్షణకు కృషి చేస్తున్నారు.

ఉద్యోగుల సంక్షేమానికి అండగా..

ఆర్టీసీలోని ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన.. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు, కార్మికుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. ఉద్యోగుల హక్కులు, సంక్షేమం, న్యాయమైన సమస్యల పరిష్కారానికి సంస్థాగతంగా పనిచేస్తున్నారు.

జాతీయ స్థాయిలోనూ బాధ్యతలు

రెండు దశాబ్దాలకు పైగా బాలల హక్కుల రంగంలో పనిచేసిన అనుభవంతో జాతీయ స్థాయి బాలల హక్కుల పరిరక్షణ వేదికలో నేషనల్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బాలలకు విద్య, రక్షణ, న్యాయం అందించడమే లక్ష్యంగా తన సేవలను కొనసాగిస్తున్నారు.

సేవే లక్ష్యంగా..

పేద దళిత కుటుంబంలో జన్మించి ఎదురైన కష్టాలను సమాజ సేవకు ప్రేరణగా మార్చుకున్న జాదవ్ శాంబశివరావు (శంబూ) ప్రస్థానం నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. సమాజ సేవా రంగంలో చేసిన కృషికి బెస్ట్ సోషల్ వర్కర్, దళిత రత్న తదితర పురస్కారాలతో పాటు అధికారులు, పోలీస్ శాఖ నుంచి ప్రశంసలు, సన్మానాలు అందుకున్నారు. 'ప్రతి పిల్లవాడు బడిలో ఉండాలి.. పేదరికం ఏ చిన్నారి భవిష్యత్తుకు అడ్డంకి కాకూడదు' అనే సంకల్పంతో సాగుతున్న ఆయన సేవా ప్రస్థానం 2001 నుంచి నేటి వరకు కొనసాగుతోంది. బాలల భవిష్యత్తు, సామాజిక న్యాయం, ఉద్యోగుల సంక్షేమం, ప్రజా చైతన్యమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు.

# డంపింగ్ యార్డును వోదలని దొంగలు

## విలువైన వస్తువులు దొంగతనం

మందమర్రి, సెప్టెంబర్ 9 (విజన్ ఆంధ్ర) : క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఆర్కే వన్ సమీపంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు షెడ్లో మంగళవారం తెల్లవారుజామున దొంగతనం జరిగింది. గార్డెన్ ష్రెడ్డింగ్ యంత్రం మోటారు,కన్వెన్షన్ బెల్ట్ మోటారు (రెండు 5 హెచ్.పి మోటార్లు) దొంగలు ఎత్తుకెళ్లారు. సుమారు వాటి విలువ ఒక లక్ష ఇరవై వేల వరకు ఉంటుందని మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణ తెలిపారు. జరిగిన దొంగతనంపై స్థానిక పోలీస్ స్టేషన్లో కమిషనర్ ఫిర్యాదు చేశారు. కాగా అక్కడ ఏర్పాటు చేసిన కెమెరాలు పని చేయకపోవడంతో దొంగలను గుర్తించడం పోలీసులకు పెద్ద సవాలుగా మారింది. గతంలో కూడా దొంగతనం జరిగినట్లుగా పలువురు చెప్తున్నారు. అయితే ఏర్పాటు చేసిన కెమెరాలు సోలార్ సిస్టమ్,నెట్వర్క్ సిమ్ కార్డ్ సహాయంతో పని చేస్తాయి. అందులోని సిమ్ కార్డ్ రీచార్జ్ గత కొన్ని రోజుల క్రితం ముగియడంతో రికార్డ్ కానట్లు తెలుస్తుంది. లక్షల రూపాయలు వేచించి కొనుగోలు చేసిన విలువైన యంత్రాలకు రక్షణ కరైందంటున్నారు పుర ప్రజలు.

# ఎకాళోజీ స్ఫూర్తితో తెలంగాణ భాషా వైభవం చాటిన విద్యార్థులు



బైంసా, సెప్టెంబర్ 09 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ డిగ్రీ కళాశాల బైంసాలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ భాష, యాస, సంస్కృతి, సాహిత్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డా. కె. రఘునాథ్ మాట్లాడుతూ తెలంగాణ భాషా వైభవాన్ని భావితరాలకు అందించడంలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు. తెలుగు శాఖాధిపతి ఆరే రాజు కాళోజీ జీవితం, సాహిత్య ప్రస్థానం, సామాజిక చైతన్యం, ప్రజా సమస్యలపై ఆయన పోరాటాన్ని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వకృత్వ, వ్యాసరచన తదితర సాహిత్య పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. "తెలంగాణ భాష మన అస్తిత్వానికి ప్రతీక -- దాని పరిరక్షణ మనందరి బాధ్యత" అనే సందేశంతో కార్యక్రమం ముగిసింది.

# చదువుతోపాటు యుద్ధ కళలు!

**- సాంగ్వి పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ**

**- ఆత్మరక్షణతో పాటు క్రమశిక్షణ, ఏకాగ్రతే లక్ష్యం**



గాదిగూడ, సెప్టెంబర్ 09(విజన్ ఆంధ్ర ): చదువుతో పాటు విద్యార్థులకు ఆత్మరక్షణ నైపుణ్యాలను అందించాలనే ఉద్దేశంతో సాంగ్వి ఎంపీపీఎస్లో మాస్టర్ ఆర్ట్స్ శిక్షణ అందిస్తున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుమ్రం బాజీరావు ఆధ్వర్యంలో ప్రతిరోజూ సాయంత్రం కరాటే, కుంగ్ఫు, ఇతర యుద్ధ కళలను విద్యార్థులకు నేర్పుతున్నారు. యుద్ధ కళలను క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసం, మానసిక ప్రశాంతత పెరుగుతాయని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఆత్మరక్షణ చేసుకునే మెలకువలు కూడా విద్యార్థులకు అందుతాయని పేర్కొన్నారు. సమయపాలన, క్రమశిక్షణ అలవడటంతో చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాడవి సరస్వతి బాపూరావు,ఏఏపీసీ చైర్మన్ సిడం జంగుబాయ్, కాత్లీ గోపాల్,మెస్రం కృష్ణ, సిడం పర్సురామ్ తదితరులు పాల్గొన్నారు.

# తోటపల్లిలో త్రికుటేశ్వరాలయంలో ఘనంగా నవగ్రహ ప్రతిష్ఠ

**-శివలింగానికి ప్రత్యేక అభిషేకం,సమృద్ధిగా వర్షాలు కురవాలని పూజలు**

**-తోటపల్లి గ్రామ సర్పంచ్ బంక లక్ష్మీచందు**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 9 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి త్రికుటేశ్వరాలయంలో నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన, శివలింగానికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బంక లక్ష్మీ చందు ఆధ్వర్యంలో సన్నాయి మేళం, బాజా భజంత్రీల నడుమ వేదోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన అనంతరం శివలింగానికి ప్రత్యేక అభిషేకం చేపట్టారు. గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండి రైతులు, ప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలు చాటారు. అనంతరం గ్రామస్తులు, భక్తులకు భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలంతా ఐక్యంగా కార్యక్రమంలో పోషవేణి రాధిక మల్లేష్, శాతవేణి స్రవంతి, శ్రీకాంత్, శాతవేణి అశ్వినిమహేష్, చేకుడు అనూష రవితేజ, ఉపసర్పంచ్ పోలురాజు, పోసవేణి కుమార్, శాతవేని అనూష చందు,



బొంగుని రేణుక రమేష్, పోగుల కవిత సత్యనారాయణ, కొంగరి స్వరూప మల్లేశం, గుళ్ల ఎల్లవ్వ లక్ష్మయ్య, బొమ్మగాని రమ్య రాజ్ కుమార్, ఆవుల సుశీల నారాయణ, అమ్ములు, సత్యలక్ష్మి,జనగామ లక్ష్మణరావు, బొంపల్లి రామారావు,మాజీ స్కూల్ కంప్లీట్ చైర్మన్ పోసవేణి కొమురయ్య,వల్లపు రేణుక, గుల్లే శ్రీనివాస్, ఐలవేణి లింగయ్య,పోలు నరసయ్య, జాల రాజయ్య,భాగస్వాములైన గ్రామ ప్రజలు అందరూ సమిష్టిగా నవగ్రహ ప్రతిష్ఠను విజయవంతం చేశారు.

# ప్రజా ఫిర్యాదులపై ఎస్పీ జానకి షర్మిల ప్రత్యేక దృష్టి

**తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు**




బైంసా. సెప్టెంబర్ 09 (విజన్ ఆంధ్ర): నిర్మల్ జిల్లా: ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ బుధవారం బైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలను స్వయంగా విని, సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి చట్టపరమైన చర్యలు చేపట్టి సత్వర న్యాయం అందించాలని ఆదేశించారు.

కుటుంబ వివాదాలపై కౌన్సిలింగ్: గ్రీవెన్స్ డేకు వచ్చినకుటుంబసమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. పరస్పర అవగాహనతో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష: గత గ్రీవెన్స్ డేల్లో అందిన పెండింగ్ ఫిర్యాదుల పరిష్కార స్థితిని ఎస్పీ సమీక్షించారు. పెండింగ్లో ఉన్న ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందేందుకు గ్రీవెన్స్ డే కార్యక్రమం దోహదపడుతోందని తెలిపారు.

# డిజిటల్ క్రాప్ సర్వేకు రైతులు సహకరించాలి

**- ఏఈఓ క్రిష్ణపాల్ సింగ్**



బోథ్. సెప్టెంబర్ 9. (విజన్ ఆంధ్ర) : వానాకాలం-2026 సీజన్లో రైతులు సాగు చేసిన పంటల వివరాలను డిజిటల్ క్రాప్ సర్వే (డీసీఎస్)లో నమోదు చేసుకోవాలని మర్లపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి క్రిష్ణపాల్ సింగ్ కోరారు. డీసీఎస్ వాలంటీర్లు క్షేత్రస్థాయిలో రైతులు సాగు చేసిన పంటల వివరాలను నమోదు చేస్తారని పేర్కొన్నారు. వాలంటీర్లు నమోదు చేసిన పంట వివరాల ఆధారంగానే ప్రభుత్వం కనీస మద్దతు ధరతో పంట కొనుగోలు చేపట్టే అవకాశం ఉంటుందని అన్నారు. రైతులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని డిజిటల్ క్రాప్ సర్వే వాలంటీర్లకు పూర్తి సహకారం అందించాలని కోరారు.

# మాలపల్లి గ్రామంలో బోర్‌వెల్ రీఛార్జ్ ఫీట్‌కు భూమి పూజ

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 9 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మాలపల్లి గ్రామంలో గురువారం రోజున గ్రామ ప్రజల అవసరాల కోసం బోర్ వెల్ రీఛార్జ్ ఫీట్ కు గ్రామ సర్పంచ్ వెన్న స్వర్ణలతరాజు ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సుల, సహకారంతో మాలపల్లి గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తామని అన్నారు. మరిన్ని అభివృద్ధి పనులు చేసి గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో పద్మ, పరశురాములు, టి ఏ భాస్కర్, పంచాయతి సెక్రటరీ దివ్య, వార్డు సభ్యుడు బత్తుల వీరస్వామి ఫీల్డ్ అసిస్టెంట్ బత్తుల రేణుక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కాళోజి ఆశయాలను ఆచరించాలి

**- దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు**

దుండిగల్, సెప్టెంబర్ 9 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రజాకవి శ్రీ కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణికరన్ కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.హాఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ భాష, సంస్కృతి, ప్రజల హక్కుల కోసం కాళోజి జీవితాంతం కలంతో, గళంతో పోరాడిన గొప్ప ప్రజా యోధుడని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్, టీపీఎస్ ముఖేష్ సింగ్, ఏఎంసీ లక్ష్మయ్యతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొని కాళోజికి ఘనంగా నివాళులర్పించారు.



## గోవింద్ పెట్ ఆరోగ్య కేంద్ర ఫార్మసీ ఆఫీసర్‌కు సన్మానం

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 9 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ మండలంలోని గోవింద్ పెట్ గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆరోగ్య కేంద్రంలో ఫార్మసీ ఆఫీసర్ గా పనిచేస్తున్న లక్ష్మణ్ కు ఉ స్మానియా విశ్వవిద్యాలయంలో 85వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా పిహెచ్డి పట్టా అందుకోవడం జరిగింది. వైద్య ఆరోగ్యశాఖలో డాక్టరే ట్ పట్టా అందుకున్న మొట్టమొదటి ఉద్యోగిగా లక్ష్మణ్ చరిత్రలో నిలిచిపోయారని వైద్యాధికారి డాక్టర్ మానస అభినందించారు విధి నిర్వహణలో కూడా క్రమశిక్షణ పట్టుదల కలిగిన వ్యక్తి అని ఆరోగ్య విస్తరణ అధికారి వై శంకర్ కొని యాడారు ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో ఆయన ను వైద్యాధికారి మరియు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మానస ఆరోగ్య విస్తరణ అధికారి వై శంకర్ నర్సింగ్ ఆఫీసర్స్ నలిని దేవి సంధ్య ల్యాబ్ టెక్నీషియన్ మాజీ ద్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల కనకయ్యను పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు

**-గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి**

**-మర్కుక్ మండల అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి**

మర్కుక్ సెప్టెంబర్ 09,(విజన్ ఆంధ్ర ) : మర్కుక్ లో మంగళవారం నిర్వహించిన రైతు దీక్షలో భాగంగా పోలీసుల తోపులాటలో గాయపడి ఇంటికే పరిమితమైన మర్కుక్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు,శివార్ వెంకటాపూర్ సర్పంచ్ తుమ్మల కనకయ్యను గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి,మర్కుక్ మండల అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి తో కలిసి పరామర్శించారు.ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు.వారితో పాటు మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి,మండల బిఆర్ఎస్ పార్టీ బిసిసెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య,మాజీ ఎంపీటీసీ ల పోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్,మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్,మండల ఉపసర్పంచ్ ల పోరం అధ్యక్షులు సాయిని మహేష్,మాజీ పిఏసీఎస్ చెర్మన్ ఇంద్రసేనారెడ్డి,మాజీ ఎంపీటీసీ ల పోరం అధ్యక్షులు కిరణ్,నాయకులు పత్తి బాబు,శ్రీనివాస్,సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్లను పసుపు, పాలతో శుద్ధి చేయడంపై నిరసన

### అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి: చిలుక రాజనర్సు..




బెల్లంపల్లి, సెప్టెంబరు 9 విజన్ ఆంధ్ర : దళితులు నిరసన తెలిపిన రహదారులను పసుపు నీరు, పాలతో శుద్ధి చేయడాన్ని నిరసిస్తూ మాదిగ హక్కుల దండోరా (ఎంహెచ్‌డీ) ఆధ్వర్యంలో బుధవారం

బెల్లంపల్లి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళన నిర్వహించారు. ఎంహెచ్‌డీ పట్టణ అధ్యక్షుడు ఎనగందుల శివాజీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు పాల్గొని మాట్లాడారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మాదిగ డప్పులతో శాంతియుతంగా ఆందోళన నిర్వహించామని తెలిపారు. అనంతరం నిరసనకారులు నడిచిన రహదారులను కొందరు బీఆర్ఎస్ నాయకులు పసుపు నీరు, పాలతో శుద్ధి చేయడం దళిత సమాజాన్ని అవమానించడమేనని అన్నారు. ఈ ఘటనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి బాధ్యులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న దళితుడిని గౌరవించకపోవడం సరికాదన్నారు. తాతా మధును బీఆర్ఎస్ నుంచి బహిష్కరించాలని కోరారు. దళితులను అవమానించే రాజకీయ పార్టీలకు రానున్న ఎన్నికల్లో ఓటుతో గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

కార్యక్రమంలో గంగారపు రమేష్, గోగర్ల శేఖర్, దాసరి బానయ్య, ఆరేపల్లి రమేష్, బొగే రాజయ్య, సంగే సారయ్య, మంతెన లింగయ్య, గోగర్ల రమేష్, కడపాక శంకర్, చిలుముల రామకృష్ణ, చెన్నూరు సుధాకర్, గడ్డం నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు. మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని రాజనర్సు మద్దతు తెలిపారు.

# హుస్నాబాద్‌ను కరీంనగర్‌లో కలపాలి

**సంగారెడ్డి ప్రయాణ బాధలకు చరమగీతం పాడాలి**

**ఖమ్మం వెంకటేశం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 9 : కొత్త జిల్లాల ఏర్పాటు జరిగి పదేళ్ళు గడుస్తున్నా హుస్నాబాద్ ప్రాంత ప్రజల పరిపాలనా కష్టాలు తీరలేదని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వెంకటేశం అన్నారు. హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, బెజ్జంకి మండలాల ప్రజలు పలు ప్రభుత్వ పనుల కోసం ఇప్పటికీ సంగారెడ్డికి వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరిగేషన్, న్యాయస్థానం, ఆబ్కారీ శాఖలకు సంబంధించిన పనులతోపాటు వివిధ కుల, యువజన, ఇతర సంఘాల రిజిస్ట్రేషన్ల కోసం సంగారెడ్డికి వెళ్లాల్సి వస్తోందన్నారు. దీంతో ప్రజలకు సమయం, డబ్బు వృథా అవుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, రైతులు, చిన్న వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ప్రజలకు పరిపాలనను చేరువ చేయడమే లక్ష్యంగా కొత్త జిల్లాలు ఏర్పాటు చేశామని చెప్పిన ప్రభుత్వాలు.. హుస్నాబాద్ ప్రాంత ప్రజలను మాత్రం మరో జిల్లా కేంద్రానికి ఎందుకు వంపుతున్నాయని ప్రశ్నించారు. పదేళ్లుగా ఈ సమస్యను బీఆర్ఎస్ ప్రభుత్వం పరిష్కరించలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయినా తక్షణం స్పందించాలని కోరారు.హుస్నాబాద్ ప్రాంతాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలపాలని డిమాండ్ చేశారు. అది సాధ్యం కానిపక్షంలో హుస్నాబాద్‌లోనే అవసరమైన జిల్లా స్థాయి ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసి ప్రజల పనులు స్థానికంగానే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఖమ్మం వెంకటేశం హెచ్చరించారు.

# కాళోజీ పోరాటపటిమను నిలబెట్టే బాధ్యత విద్యార్థులదే..!

**ప్రిన్సిపల్ డాక్టర్ జన్ను విజయ్ కుమార్**



మహాదేవపూర్ సెప్టెంబర్ 09 (విజన్ ఆంధ్ర ) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ కేంద్రంలోని డిగ్రీ కళాశాల తెలుగు ఉపన్యాసకులు శాఖమూరి రవిందర్ నిర్వహించిన కాళోజీ జయంతి సభలో ప్రిన్సిపల్ డాక్టర్ జన్నువిజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రాంతేతరుడు దోపిడి చేస్తే ప్రాంతం దాకా తన్నితరముదాం ప్రాంతం వాడే దోపిడి చేస్తే ప్రాంతంలోనే పాతర బెదదాం అనే కాళోజీ సూక్తిని పూర్తిగా తీసుకొని సొంత రాష్ట్రం సాధించుకున్నామని ఇక సొంత రాష్ట్రంలో కూడా దోపిడీ చేసి వారి నుండి విముక్తి కలిగేదాకా ఆత్మగౌరవం నిలబడే దాకా ప్రజాస్వామ్యం నిలబడేదాకా కొట్లాడవలసిన బాధ్యత విద్యార్థులదేనని భావి తెలంగాణ అభివృద్ధి నిర్మించుకోవడం మీ భవిష్యత్తు నిర్మించుకోవడమేనని దాని కృషిలో అందరూ భాగస్వాములు కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చాడు ఈ సమావేశంలో కళాశాల విద్యార్థి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు కాళోజీపై కవిత్వం చదివారు. కళాశాలకు చెందిన సాయికిరణ్ అనే మొదటి సంవత్సరం డిగ్రీవిద్యార్థి ప్రదర్శించిన డమరుకం నాట్యకలను విద్యార్థుల విశేషంగా ఆకట్టుకుంది ఈ సమావేశంలో కళాశాల టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు

# బెల్లంపల్లి డివిజన్‌లో భద్రతా అవగాహన సమావేశం

బెల్లంపల్లి, సెప్టెంబరు 9 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి డివిజన్‌లో డీఈ/టెక్ అండ్ సేఫ్టీ ఆఫీసర్/ఎంఎన్‌సీఎల్ ఆధ్వర్యంలో భద్రతా అవగాహన సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సమయంలో తీసుకోవాల్సిన భద్రతా జాగ్రత్తలు, పనివిధానాలు, విద్యుత్ భద్రతా నిబంధనలపై అధికారులు అవగాహన కల్పించారు. ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల సహాయ విద్యుత్ ఇంజినీర్లు, డివిజన్‌లోని సహాయ ఇంజినీర్లు, ఉప ఇంజినీర్లు, నిర్వహణ సిబ్బంది, ఆర్టిజన్లు, సబ్‌స్టేషన్ సిబ్బంది, స్థానిక విద్యుత్ కార్మికులు హాజరయ్యారు.





## ఉప సర్పంచుల చెక్ పవర్ రద్దు చేయాలి

**- మల్హర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు కొండ రాజమ్మ డిమాండ్**

మల్హర్, సెప్టెంబర్ 9 విజన్ ఆంధ్ర : భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జిల్లా సర్పంచుల సమావేశంలో ఉప సర్పంచుల చెక్ పవర్‌ను రద్దు చేయాలని మలహర్‌రావు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు కొండ రాజమ్మ డిమాండ్ చేశారు. సర్పంచులకు పూర్తి అధికారాలు కల్పించి, గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్,పెద్దతుండ్ల సర్పంచ్ బండారి నరసింగరావు, రుద్రారం సర్పంచ్ చంద్రగిరి సంపత్, తాడిచర్ల సర్పంచ్ బండి స్వామి, కొండంపేట సర్పంచ్ బెల్లంకొండ జోష్ణ, షరీన్ రావు, మల్లారం సర్పంచ్ మేకల రాజయ్య పాల్గొన్నారు.

## తిప్పారం పాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్న భోజనం..

కుకునూరుపల్లి, సెప్టెంబర్ 09,విజన్ ఆంధ్ర : తిప్పారం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతతో, రుచికరంగా ఉండటంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ పరిశుభ్రత ప్రాధాన్యం ఇస్తూ, విద్యార్థులకు సమయానికి భోజనం అందేలా పాఠశాల సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలయ్యేలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి భోజనం నాణ్యత, పరిశుభ్రతను పరిశీలిస్తూ తమ వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సమన్వయంతో మధ్యాహ్న భోజన నిర్వహణ చక్కగా కొనసాగుతుండటంపై విద్యార్థుల తల్లిదండ్రులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్ఐఆర్‌లో ప్రజలకు నోటీసులు

బెల్లంపల్లి సెప్టెంబర్ 9 విజన్ ఆంధ్ర : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్‌బస్తీ లోని 73, 74 పోలింగ్ కేంద్రాల్లో బీఎల్ఓలు బుధవారం వినాయక మండపం లో ప్రజలకు నోటీసులు అందజేశారు. ఓటర్ల వివరాలను పరిశీలించుకుని, అవసరమైన పత్రాలు సమర్పించాలని సూచించారు. వివరాల్లో తప్పులు ఉంటే సవరణలు చేయించుకోవాలని, అర్హత ఉన్నప్పటికీ ఓటరు జాబితాలో పేరు లేకపోతే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. బీఎల్ఓలు రాజేశ్వరి, కనకధార,బస్తీ వాసి గాండ్ల మహేష్ ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు.

# అసెంబ్లీ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీలను బహిష్కరించాలి: మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి



బైంసా :సెప్టెంబర్ 09:విజన్ ఆంధ్ర : మాజీ శాసనసభ్యులు శ్రీ జి. విఠల్ రెడ్డి గారు మాట్లాడుతూ, రెండు రోజుల క్రితం అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ రావు తెలంగాణ రాష్ట్ర గౌరవనీయ అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ గారిని ఉద్దేశించి అగౌరవపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం జరిగిందని అన్నారు.
ప్రత్యేకంగా గౌరవ స్పీకర్ గారి తల్లి గారిని ప్రస్తావిస్తూ అసభ్యకరమైన పదజాలాన్ని ఉపయోగించడం అత్యంత బాధాకరమైన విషయమని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ వంటి అత్యున్నత ప్రజాస్వామ్య వేదికలో ఇలాంటి భాషను ఉపయోగించడం సభా గౌరవానికి భంగం కలిగించే చర్యగా ఆయన అభివర్ణించారు.
"గౌరవ స్పీకర్ అనేది అత్యంత గౌరవప్రదమైన రాజ్యాంగబద్ధమైన స్థానం. ఆ పదవిలో ఉన్న వ్యక్తిని అవమానించే విధంగా మాట్లాడటం యావత్ తెలంగాణ ప్రజలను బాధించింది. ముఖ్యంగా దళిత సోదరులు ఈ వ్యాఖ్యల పట్ల తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారితోపాటుతెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నారు" అని జి. విఠల్ రెడ్డి గారు అన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. అసెంబ్లీ మరియు శాసనమండలి గౌరవాన్ని కాపాడేందుకు సంబంధిత ఎమ్మెల్సీలపై తగిన క్రమశిక్షణా చర్యలు తీసుకుని, వారి పదవీకాలం పూర్తయ్యే వరకు సభా కార్యకలాపాల నుంచి బహిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంగాధర్, మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ రాజన్న, కిష్టన్న, చందు రెడ్డి, సర్పంచ్ గంగశేఖర్, మాజీ సర్పంచ్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక కాళోజి

## బిఆర్ఎస్ మండల నాయకుల ఘన నివాళి



భీమదేవరపల్లి సెప్టెంబర్ 9 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజి నారాయణరావు జయంతి (తెలంగాణ భాషా దినోత్సవం) సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మండల సురేందర్ ఆధ్వర్యంలో నాయకులు ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. ముల్కనూర్ లోని అంబేద్కర్ చౌరస్తాలో కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు.
?ఈ సందర్భంగా మండల సురేందర్ మాట్లాడుతూ....
?కాళోజీ తెలంగాణ ఆత్మగౌరవానికి, అన్యాయంపై తిరుగుబాటుకు నిలువెత్తు రూపమని కొనియాడారు.
అక్షరాన్ని ఆయుధంగా మలచి,తెలంగాణ మాండలికం యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన యోధుడు కాళోజీ అని గుర్తుచేసారు.
"పుట్టుక నీది.. చావు నీది.. బతుకంతా దేశానిది" అన్న ఆయన పిలుపు ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి నిరంతరం స్ఫూర్తిని ఇచ్చిందని తెలిపారు.
?కేసీఆర్ నాయకత్వంలోని గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాళోజికి తగిన గుర్తింపునిస్తూ, వరంగల్‌లోని హెల్త్ యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టడమే కాకుండా, కాళోజీ కళాక్షేత్రాన్ని నిర్మించి ఆయన జ్ఞాపకాలను చిరస్మరణీయం చేసిందని వివరించారు.
?పాలకులను ప్రశ్నించే గొంతుకగా,ప్రజా సమస్యలకై అనుక్షణం తపించిన మహనీయుడి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మండల సురేందర్,మాజీ అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ సల్పాల తిరుపతి,మండల నాయకులు కండె సుధాకర్, గుడికందుల రాజు,అంబాల చక్రపాణి బిఆర్ఎస్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్కెట్ షట్టర్లపై అక్రమ అద్దెల ఆరోపణలు.. అధికారుల పర్యవేక్షణ ఏదీ?

**- ప్రభుత్వానికి నెలకు రూ.950 బయటకు రూ2000 నుండి 2500 వరకు వసూలు?**

**- పదేళ్లు గడిచినా కొత్త షటర్లకు టెండర్లు ఏవీ?**

నంగనూరు మండలం సెప్టెంబర్ 09 విజన్ ఆంధ్ర : సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ సంబంధించిన షట్టర్ పై నంగనూరు మండల కేంద్రంలోని మార్కెట్ నిర్వహణపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సుమారు పదేళ్ల క్రితం నిర్మించిన ఈ మార్కెట్‌లో రైతుల కోసం దాదాపు 10 నుంచి 15 షటర్లను ఏర్పాటు చేశారు. అప్పట్లో టెండర్ ప్రక్రియ ద్వారా షటర్లను కేటాయించినట్లు తెలుస్తోంది. అయితే ఆ టెండర్ల కాలపరిమితి ముగిసి ఏళ్లు గడుస్తున్నా.. ప్రస్తుతం టెండర్లు నిర్వహించకపోవడంపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.రూ.950 చెల్లించి.. రూ2500 నుండి 2500 వందల వరకు వసూలు?మార్కెట్‌లో టెండర్ ద్వారా షట్టర్ దక్కించుకున్న వారు ప్రభుత్వానికి సుమారు రూ.950 చెల్లిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. అయితే అదే షట్టర్‌ను ఇతరులకు వినియోగించుకునేందుకు ఇస్తూ వారి నుంచి నెలకు రూ.2000 నుండి 2500 వందల వరకు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వానికి చెల్లించే మొత్తానికి, బయట వ్యక్తుల నుంచి వసూలు చేస్తున్న మొత్తానికి భారీ వ్యత్యాసం ఉండటంపై చర్చ జరుగుతోంది.టెండర్‌లో షట్టర్ దక్కించుకున్న వ్యక్తి దానిని మరొకరికి అద్దెకు ఇవ్వడానికి నిబంధనలు అనుమతిస్తున్నాయా? అనుమతి లేకుండా ఇతరులకు అప్పగిస్తే అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.
కొత్త టెండర్లు ఎందుకు లేవు?
మార్కెట్‌లో ప్రస్తుతం మరికొన్ని షటర్లు అందుబాటులో ఉన్నప్పటికీ వాటికి బహిరంగ టెండర్లు నిర్వహించకపోవడంపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పదేళ్ల క్రితం నిర్వహించిన టెండర్ల కాలపరిమితి ముగిసిన నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న షటర్లన్నింటికీ నిబంధనల ప్రకారం కొత్తగా టెండర్లు నిర్వహించి, పారదర్శకంగా కేటాయించాల్సిన అవసరం ఉందని వారు అంటున్నారు. బహిరంగ టెండర్ల ద్వారా కేటాయిస్తే ప్రభుత్వానికి ఆదాయం పెరగడంతో పాటు అర్హులైన రైతులు, వ్యాపారులకు అవకాశం లభిస్తుందని స్థానికులు చెబుతున్నారు.అధికారుల పర్యవేక్షణ ఏదీ?
రైతుల ప్రయోజనం కోసం ఏర్పాటు చేసిన మార్కెట్‌లో షటర్ల కేటాయింపు, అద్దె వసూళ్లు, ఇతరులకు అప్పగించే వ్యవహారంపై సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో నిర్వహించిన టెండర్ల వివరాలు, ప్రస్తుతం షటర్లను వినియోగిస్తున్న వారి వివరాలు, ప్రభుత్వానికి చెల్లిస్తున్న అద్దె, ఇతరుల నుంచి వసూలు చేస్తున్న మొత్తాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.రైతుల కోసం నిర్మించిన మార్కెట్.. కొందరి చేతుల్లోకి వెళ్లకుండా చూడడంతో పాటు, షటర్ల కేటాయింపులో పారదర్శకత తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. కొత్తగా అందుబాటులో ఉన్న షటర్లకు వెంటనే బహిరంగ టెండర్లు నిర్వహించి ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



## రాజ్యసభ ఎంపీ ఎం.అనిల్ కుమార్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆధ్వర్యంలో అభినందనలు

హైదరాబాద్, సెప్టెంబర్ 9 (విజన్ ఆంధ్ర): రాజ్యసభ ఎంపీ ఎం.అనిల్ కుమార్ యాదవ్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, గణేష్‌నగర్ డివిజన్ అధ్యక్షులు ఇరుగు రాధాకృష్ణతో పాటు పలువురు డివిజన్ అధ్యక్షులు, నాయకులు పాల్గొని ఎంపీ ఎం.అనిల్ కుమార్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఆయురారోగ్యాలు, రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## పోలీస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ ప్రథమ వర్ధంతిలో నివాళులర్పించిన పోలీస్ కమిషనర్

నిజామాబాద్ సెప్టెంబర్08:( విజన్ ఆంధ్ర ) : నిజామాబాద్ జిల్లాలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన పోలీస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ ప్రథమ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి లిగౌరవనీయులు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్.హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎంపల్లి ప్రమోద్ కుమార్ పోలీస్ శాఖకు అందించిన సేవలను స్మరించుకున్నారు. విధి నిర్వహణలో ఆయన చూపిన అంకితభావం , క్రమశిక్షణను కొనియాడారు. పోలీస్ శాఖ కోసం సేవలందించిన ప్రతి పోలీసు సిబ్బంది సేవలను శాఖ ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుందని తెలిపారు. అనంతరం ఎంపల్లి ప్రమోద్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి , వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏసీపీ శ్రీ ప్రకాష్ యాదవ్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్ శ్రీధర్ రెడ్డి , శ్రీ మల్లేశం , టౌన్ సిఐ శ్రీ శ్రీనివాసరాజ్ సిఐలు , ఎస్ఐలు , పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రపాటి శ్రీను , పోలీస్ అధికారులు , సిబ్బంది , ప్రమోద్ కుమార్ కుటుంబ సభ్యులు , బంధువులు పాల్గొని ఆయనకు ఘన నివాళు లర్పించారు.

## ఆర్మూర్ సెయింట్ పాల్ స్కూల్లో అధిక ఫీజు వసూలు తల్లి తండ్రుల ఆందోళన.

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 9 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ పట్టణంలోని సెయింట్ పాల్ స్కూల్ యజమాన్యంపై బిఏఎస్ పథకం ద్వారా చదువుతున్న తమ పిల్లల నుండి యజమాన్యం రూ పాయలు 10 వేల నుండి 14 వేల వరకు అదనపు బస్ ఫీజు వసూలు చేస్తుందని ఫీజు కట్టని విద్యార్థులను బస్సులోకి ఎక్కనివ్వడం లేదని బస్సులో నిలబెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని తల్లిదండ్రులు తమ వినతి పత్రంలో పేర్కొన్నారు దీంతో తమ పిల్లలు పాఠశాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇబ్బందికి గురైన తల్లిదండ్రుల ఆవేదన. బస్ ఫీజు పేరుతో మోసం చేస్తున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వం బి ఏ ఎస్ పథకం ద్వారా విద్యార్థులకు విద్యా అందిస్తున్న నేపథ్యంలో పాఠశాల యజమాన్యం అదనపు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని కోరారు. ఈ విషయంపై సెయింట్ పాల్ స్కూల్ యజమాన్యంపై విచారణ జరిపి బి ఏ ఎస్ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి బలవంతంగా బస్ ఫీజు



వసూలు చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు సబ్ కలెక్టర్ ను కోరారు అలాగే బస్సు ఫీజు చెల్లించలేదని కారణంతో తమ పిల్లలను బస్సులో ఎక్కించుకోకుండా లేదా నిల్చో పెట్టకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## అనుమతులు రెండంతస్తులు.. నిర్మాణం మూడంతస్తులు !

**- గాగిలాపూర్‌లో అక్రమ అంతస్తుపై దుండిగల్ సర్కిల్ అధికారుల కొరడా**

**- అనధికార నిర్మాణాలపై నిఘా ముమ్మరం.. నిబంధనలు ఉల్లంఘిస్తే కూల్చివేతలు తప్పవన్న హెచ్చరిక**

దుండిగల్, సెప్టెంబర్ 9: (విజన్ ఆంధ్ర) అనుమతులు ఒకలా తీసుకుని.. నిర్మాణాలు మరోలా చేపడితే చర్యలు తప్పవని దుండిగల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాలపై అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. ఇందులో భాగంగా దుండిగల్ సర్కిల్ పరిధిలోని గాగిలాపూర్‌లో అనధికారికంగా నిర్మించిన అదనపు అంతస్తును అధికారులు బుధవారం కూల్చివేశారు. గాగిలాపూర్‌లోని చర్చి ప్రాంతంలో ప్లాట్ నంబర్ 116, సర్వే నంబర్ 192హొ లో రెండంతస్తుల నిర్మాణానికి అనుమతి తీసుకుని, అదనంగా మూడో అంతస్తు నిర్మించినట్లు అధికారులు గుర్తించారు. దీంతో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అదనపు అంతస్తుపై అధికారులు కూల్చివేత చర్యలు చేపట్టారు.హొఈ సందర్భంగా దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణికరణ్ మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా చేపట్టే ఎలాంటి నిర్మాణాన్నీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. భవన నిర్మాణ అనుమతులను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

నిఘా తీవ్రతరం..

దుండిగల్ సర్కిల్ పరిధిలో తక్కువ విస్తీర్ణంలో అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాలపై ప్రత్యేక



నిఘా ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ కమిషనర్ తెలిపారు. అనుమతులు తీసుకున్న దానికంటే అదనంగా నిర్మాణాలు చేపడుతున్న వాటిని గుర్తించి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

కూల్చివేతలు కొనసాగుతాయి..

భవన నిర్మాణ అనుమతులను ఉల్లంఘిస్తూ అదనపు అంతస్తులు లేదా అనధికార నిర్మాణాలు చేపడితే వాటిని ఎప్పటికప్పుడు గుర్తించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. నిబంధనల ఉల్లంఘనలకు చెక్ పెట్టేలా కూల్చివేతల ప్రక్రియ కొనసాగుతుందని డిప్యూటీ కమిషనర్ వెల్లడించారు.హొఈ కూల్చివేత కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్, టీపీఎస్ ముఖేష్ సింగ్‌తో పాటు టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ప్రజా సమస్యల కోసమా.. పరస్పర విమర్శల కోసమా?

**- ప్రజా సమస్యలపై పూర్తిస్థాయిలో చర్చ జరగాలి**

**- విద్య, వైద్యం, ఉద్యోగాలపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి**

**- ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై స్పష్టత ఇవ్వాలి**

**- రాజకీయ విమర్శలతో సభా సమయం వృథా చేయొద్దు: యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్**



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 9 (విజన్ ఆంధ్ర): అసెంబ్లీ సమావేశాలు ప్రజా సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలు చూపించేందుకా.. లేక అధికార, ప్రతిపక్షాలు పరస్పరం విమర్శలు చేసుకుంటూ సమయాన్ని వృథా చేసుకునేందుకా? అని యూఎస్ఎఫ్ఐ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ ప్రశ్నించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాసనసభ వేదికగా పరిష్కారాలు చూపాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ.. ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో విద్య, వైద్యం, ఉద్యోగాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి కీలక ప్రజా సమస్యలపై పూర్తిస్థాయిలో చర్చ జరగడం లేదని విమర్శించారు. అధికార, ప్రతిపక్ష నేతలు ఒకరిపై ఒకరు ఆరోపణలు, విమర్శలు చేసుకుంటూ సభా సమయాన్ని వృథా చేస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీ అంటే ప్రజల గొంతుక: ప్రజలు తమ సమస్యలను నేరుగా ప్రస్తావించే అవకాశం లేని పరిస్థితుల్లో వారి తరఫున మాట్లాడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులదేనని చంద్రకాంత్ పేర్కొన్నారు. అసెంబ్లీని రాజకీయ విమర్శలు, ఆరోపణలకు మాత్రమే పరిమితం చేయడం సరికాదన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, పేద, మధ్యతరగతి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్మాణాత్మక చర్చ జరగాలని కోరారు. ప్రజా సమస్యలే ప్రధాన అజెండాగా ఉండాలి: ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి వాటిపై సభలో సమగ్ర చర్చకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా రంగంలో సమస్యలు, వైద్య సేవలు, ఉద్యోగాల కల్పన వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని వెల్లడించాలని కోరారు. సభా సమయాన్ని సద్వినియోగం చేయాలి: అధికార, ప్రతిపక్షాలు పరస్పర విమర్శలకు స్వస్తి పలికి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని చంద్రకాంత్ సూచించారు. అసెంబ్లీ సమావేశాల ప్రతి నిమిషం ప్రజల కోసం వినియోగించాలని, చర్చల ద్వారా సమస్యలకు పరిష్కారాలు చూపించాలని ఆయన డిమాండ్ చేశారు.



## మహిళలు తమ గళాన్ని వినిపించాలి

**- నందిగామ మండల ఎంపీవో చక్రధర్ గౌడ్**

**- మహిళ వార్డుసభ్యులకు సూచించిన ఎంపీవో.**

నందిగామ:సెప్టెంబర్ 09(విజన్ ఆంధ్ర న్యూస్); మహిళ వార్డు సభ్యులు ప్రజల ఆశీర్వాదాలతో గెలుపొందారని,గ్రామ సభల్లో,అధికారిక సమావేశాల్లో మీ వార్డుల్లోని సమస్యలపై మీ గళాన్ని వినిపించాలని ఎంపిఓ చక్రధర్ పేర్కొన్నారు.నందిగామ గ్రామపంచాయతీలోని మహిళ వార్డు సభ్యులు ప్రభుత్వం నిర్వహించే అధికారిక సమావేశాల్లో,గ్రామ సభల్లో, పంచాయతీ పాలకవర్గం సమావేశాల్లో గైహాజరు అవుతున్నట్లు "విజన్ ఆంధ్ర" దినపత్రికలో వచ్చిన పలు వార్త కథనాలను అధికారులు ఎట్టకేలకు స్పందించి,మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని కోరుతూ నోటీసులు జారీ చేసి విషయం పాఠకులకు విదితమే.బుధవారం పంచాయతీ కార్యాలయంలో మహిళ వార్డు సభ్యులతో పంచాయతీ కార్యదర్శి రాజు ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేయగా, ఎంపిఓ చక్రధర్ హాజరయ్యారు.మహిళ వార్డు సభ్యులు ఎందుకు గైహాజరు అవుతున్నారని అడిగి వివరణ తీసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని రాజ్యాంగం రిజర్వేషన్ కల్పించిందని,దాన్ని మహిళలు ఉపయోగించుకోవాలని సూచించారు.ప్రజల చేత ఎన్నుకోబడిన వార్డుసభ్యులు ప్రతి అధికారిక సమావేశాల్లో పాల్గొనాలని,గ్రామ సభల్లో సమస్యలపై మీ గళాన్ని వినిపించాలని వారి హక్కులను వివరించారు.క్రమంగా మూడు గ్రామ సభలకు గైహాజరైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పలు సూచనలు,సలహాలను అందజేశారు.

## ఉప సర్పంచ్ లకు చెక్ పవర్ రద్దు చేయాలని కలెక్టర్ గారికి వినతి పత్రం

గోపాల్ పేట్ సెప్టెంబర్ 09 ( విజన్ ఆంధ్ర) : ఉప సర్పంచ్లకు చెక్ పవర్ ఉన్నందువలన గ్రామ అభివృద్ధిని కార్యక్రమాలకు ఆటంకం కలుగుతుంది. గ్రామీణ స్థాయిలో రాజకీయ పరిస్థితుల వల్ల ఉప సర్పంచ్ కీలక నిర్ణయాలను వ్యతిరేకిస్తూ జాప్యం చేయడం వలన ప్రశాంత వాతావరణంలో ఉన్న గ్రామాలు ఘర్షణ వాతావరణంలో గుర్తి గ్రామాల అభివృద్ధి కుంటపడుతుందని ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ఉన్న సర్పంచులకు ఏర్పడుతుంది.
అందువలన ఉప సర్పంచ్ చెక్ పవర్ ను వెంటనే రద్దు చేస్తూ మరియు గ్రామపంచాయతీ రావాల్సిన రాష్ట్రం నిధులను వెంటనే విడుదల చేసి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని వనపర్తి జిల్లా సర్పంచుల సంఘం తరపున కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు



# రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**- టేక్మాల్ వ్యవసాయ విస్తరణ అధికారి మంజుల**



టేక్మాల్ సెప్టెంబర్ 9: (విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని టేక్మాల్ వ్యవసాయ విస్తరణ అధికారి మంజుల తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ రైతుల సౌలభ్యం కోసం ఈ నమోదు ప్రక్రియను ముమ్మరం చేసినట్లు వారు వెల్లడించారు.
మండలంలోని ఐదు క్లస్టర్లకు చెందిన వ్యవసాయ విస్తరణాధికారులు తమ పరిధిలోని గ్రామాలలో స్వయంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్డుల నమోదు ప్రక్రియను చేపడుతున్నారు. ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేసుకోని మిగిలిపోయిన రైతుల వివరాలను ఆయా గ్రామాల వాట్సాప్ గ్రూపులలో అందుబాటులో ఉంచామని, రైతులు ఎవరైనా మిగిలిపోయి ఉంటే వెంటనే తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. ప్రభుత్వాలు కొత్తగా ప్రవేశపెట్టిన యాప్ ద్వారా ఎరువులు పొందాలంటే ఈ రిజిస్ట్రేషన్ కార్డు ఉండటం విధిగా మార్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి రైతులకు అందే అన్ని రకాల సబ్సిడీలు, రాయితీలు సజావుగా అందాలంటే ఈ కార్డు ఖచ్చితంగా కలిగి ఉండాలని అధికారులు స్పష్టం చేశారు.

# కాళోజీ స్ఫూర్తితో తెలంగాణ రక్షణ సేన అడుగులు

## టీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు




నిజామాబాద్ సెప్టెంబర్09 :( విజన్ ఆంధ్ర ) ప్రజాకవి కాళోజీ నారాయణ రావు స్ఫూర్తితో తెలంగాణ రక్షణ సేన ముందుకు సాగుతుందని పార్టీ సీనియర్ నాయకులు ఎల్. రూప్ సింగ్, నవీన్ ఆచారి, సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు. బంజారాహిల్స్ లోని పార్టీ కార్యాలయంలో బుధవారం కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తమ ప్రాంతంపై దోపిడీకి దిగితే ఎంతటి వాళ్లనైనా సరే ఎదురించాలంటూ తెలంగాణ సమాజాన్ని కాళోజీ చైతన్య పరిచారని అన్నారు. కాళోజీ స్ఫూర్తితోనే కవిత టీఆర్ఎస్ స్థాపించి ఈ ప్రాంత హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తున్నారని అన్నారు. ప్రాంతేతరుడు దోపిడీ చేస్తే పొలిమేర వరకు తరిమికొట్టాలని, ప్రాంతం వాడే దోపిడీ చేస్తే ప్రాంతంలోనే బొంద పెట్టాలన్న పిలుపును ఆదర్శంగా తీసుకొని తెలంగాణ ప్రయోజనాల కోసం టీఆర్ఎస్ పనిచేస్తుందని అన్నారు. తెలంగాణను దోపిడీ చేసిన ఆంధ్రా పాలకులను తరిమికొట్టి ఈ ప్రాంతాన్ని విముక్తం చేసుకున్నామని.. ఇప్పుడు మన దగ్గరే ఉన్న మన వాళ్ల తెలంగాణను దోపిడీ చేస్తున్నారని వాళ్లను బొంద పెట్టి సబ్బండ వర్గాలు, సకల జనుల అభివృద్ధి, సాధికారత కోసం తెలంగాణ రక్షణ సేన పాటు పడుతుందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎత్తరి మారన్న, ముస్తఫా, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# సాగునీరు విడుదల... అన్నదాతల ఆనందం

నిజామాబాద్ సెప్టెంబర్09:( విజన్ ఆంధ్ర) :నిజామాబాద్ జిల్లాలో ఖరీఫ్ లో సాగు చేసిన పంట పొలాలకు సాగునీరు అందించాలన్న రైతుల కోరిక మేరకు .. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిల కృషి ఫలితంగా గుత్ప, అలీ సాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది.
ఇటీవల ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి లు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడారు.. వరి పంట పొట్ట దశలో ఉన్న నేపథ్యంలో 10 రోజులకు ఒక్కసారి విడతల వారీగా సాగునీరు అందించాలని రైతుల విజ్ఞప్తి మేరకు గుత్ప, అలీ సాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా నిజాంసాగర్ నుంచి నీటిని విడుదల చేయాలని కోరగా.. మంత్రి సానుకూలంగా స్పందించి అందుకు అవసరమైన ఆదేశాలను అధికారులకు జారీ చేశారు.ఈ సందర్భంగా బుధవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి లు అలీ సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పరిధిలోని నవీపేట్ మండలం కోస్లీ పంప్ హౌజ్ వద్ద నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి.. బటన్ నొక్కి నీటిని విడుదల చేశారు. కాగా నవీపేట్, రేంజల్, ఎడపల్లి, నిజామాబాద్ రూరల్ , డిచ్ పల్లి, మాక్లూర్, 6 మండలాల పరిధిలోని సుమారు 53793 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. 10 రోజుల పాటు 540 క్యూ సెక్కుల నీటిని విడుదల చేయనున్నారు.దీంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తూ.. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ మేరకు వారు మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో అన్నదాతలు సాగునీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు.రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం సాగునీటిని విడుదల చేస్తోందని పేర్కొన్నారు. ఎక్కడ కూడా లీకేజీ సమస్యలు లేకుండా చివరి ఆయకట్టు వరకు నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ ముప్పు గంగారెడ్డి,రాష్ట్ర గీత పారిశ్రామిక కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, తాహెర్ బిన్ హందాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండప నిర్వాహకులు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలి - ఎస్సై పోచయ్య



మెదక్ /రేగోడ్ సెప్టెంబర్ 09(విజన్ ఆంధ్ర ):రేగోడ్ మండలంలోని అన్ని గ్రామాల గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా తెలంగాణ పోలీస్ అధికార పోర్టల్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని ఎస్సై పోచయ్య సూచించారు. గణేష్ మండపం ఎక్కడ పెడతారో వాటి పూర్తి వివరాలు,ఊరేగింపు రూట్, నిమజ్జనం చేసే స్థలాన్ని ఆన్లైన్ దరఖాస్తులో వివరాలు నింపాలని అన్నారు. విద్యుత్ కొరకు విద్యుత్ శాఖ అధికారులచే పర్మిషన్ పొందాలని అన్నారు. తప్పనిసరిగా ఇద్దరు మండపం వద్ద 24 గంటలు ఉండాలని అన్నారు.మండప నిర్వాహకులు పోలీసుల నిబంధనలు పాటిస్తూ,సకాలంలో ఆన్లైన్ ప్రక్రియ పూర్తిచేసి,శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా భక్తి శ్రద్ధలతో శాంతి యుతంగా పండుగ జరుపుకోవాలని అన్నారు.

## వెన్నచేడు పెద్ద చెరువు సాలార్ నగర్ ప్రాజెక్టు కాలువ పరిశీలన

### కాలువను పరిశీలించిన ఇరిగేషన్ అధికారి

గండీడ్. సెప్టెంబర్ 9 ( విజన్ ఆంధ్ర ): గండీడ్ మండల పరిధిలోని వెన్నచెడు గ్రామంలోని పెద్ద చెరువును నీటితో నింపేందుకు చేపడుతున్న చర్యల్లో భాగంగా ఈరోజు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు చెరువును సందర్శించి పరిశీలించారు. సాలార్ నగర్ ప్రాజెక్టు నుంచి వెన్న చెడు పెద్ద చెరువుకు నీళ్లు చేరేలా ఏర్పాటు చేస్తున్న కాలువను నీటిపారుదల శాఖ ఐజు శ్రీకాంత్/ఐజు కార్తీక్ రెడ్డి, వెన్నచేడు గ్రామ సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య, దిలీప్ కుమార్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకు మేరకు వెన్న చేడు పెద్ద చెరువుకు సాలార్ నగర్ ప్రాజెక్టు నుంచి నీటిని తరలించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎంత ఖర్చైనా సరే సాధ్యమైనంత త్వరగా చెరువులోనికి నీళ్లు తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

### డీఎస్పీ వెంకటరెడ్డి

### అండర్--14, అండర్--17 బాలికల విభాగాల్లో నెక్సస్ టెక్నో స్కూల్‌కు ప్రథమ స్థానాలు

నారాయణఖేడ్ సెప్టెంబర్ 9 (విజన్ ఆంధ్ర ):క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని నారాయణఖేడ్ డీఎస్పీ వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని తహసీల్దార్ మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి క్రీడా పోటీల్లో ఆయన ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా క్రీడల్లో ప్రతిభ కనబరిచిన నెక్సస్ టెక్నో స్కూల్ విద్యార్థులను బహుమతులతో సత్కరించారు. అండర్--14, అండర్--17 బాలికల కోకో విభాగాల్లో ప్రథమ స్థానాలు సాధించడం పట్ల విద్యార్థులను, ప్రిన్సిపాల్, పీఈటీ, ఉపాధ్యాయ సిబ్బందిని డీఎస్పీ అభినందించారు. అనంతరం డీఎస్పీ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. మండలస్థాయి, జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమిని స్ఫూర్తిగా తీసుకుని మరింత పట్టుదలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మల, పీఈటీ వంశీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నికి ఆహుతైన ఇల్లు..వృద్ధుడికి తీవ్ర గాయాలు

ఈశ్వరమ్మ తమ ఇద్దరు పిల్లలతో కలిసి ఇంటి బయట పడుకున్నారు. తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో ఇంట్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బయట నిద్రిస్తున్న కుటుంబ సభ్యులు అప్రమత్తమై ప్రాణాలతో బయటపడ్డారు. అయితే తలుపులు మూసి ఉండటంతో లోపల ఉన్న బిచ్చన్న దట్టమైన పొగకు గురై ఊపిరియాడక తీవ్రంగా అస్వస్థతకు లోనయ్యారు. మంటల మధ్య నుంచి బయటకు వచ్చే క్రమంలో ఆయన తల, కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి.

?మంటలను గమనించిన స్థానికులు వెంటనే ఆర్పేందుకు ప్రయత్నిస్తూనే, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ ఇంజిన్ ఘటనా స్థలానికి చేరుకునే సరికే ఇల్లు పూర్తిగా కాలిబూడిదైంది. తీవ్రంగా గాయపడిన బిచ్చన్నను 108 అంబులెన్స్‌లో వెంటనే వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో ఇంట్లోని నగదు, బంగారు ఆభరణాలు, గృహోపకరణాలతో పాటు పిల్లల సర్టిఫికెట్లు పూర్తిగా కాలిపోవడంతో కట్టుబట్టలతో రోడ్డున పడ్డామని బాధితులు కన్నీరుమున్నీరయ్యారు. ప్రభుత్వం తమను తక్షణమే ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

కేసు నమోదు చేశాం: ఎస్సై సమాచారం అందగానే ఘటనా స్థలాన్ని పరిశీలించినట్లు చిన్నంబావి ఎస్సై రామన్ గౌడ్ తెలిపారు. షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగిందని, ఈ ఘటనలో సుమారు రూ. 2 లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించినట్లు ప్రాథమికంగా అంచనా వేశామని పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వెల్లడించారు.

# కేసీఆర్ జోలికి వస్తే తెలంగాణ అగ్నిగుండమే

### -ఎమ్మెల్యే శంకర్‌ను అరెస్టు చేయాలని డిమాండ్

### -వీపనగండ్ల పోలీసులకు బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు



వీపనగండ్ల, సెప్టెంబర్ 9 విజన్ ఆంధ్ర న్యూస్ : తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుపై బహిరంగంగా మరణాన్ని కోరుతూ, హాని చేయడానికి ప్రేరేపించేలా వ్యాఖ్యలు చేసిన వారిపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్టు చేయాలని బీఆర్ఎస్ వీపనగండ్ల మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు షాద్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కె. శంకర్‌తో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పేర్లు వెల్లడించని ఇతర కుట్రదారులపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)-2023లోని సెక్షన్లు 196, 351(3), 352, 353, 61 కింద కేసు నమోదు చేయాలని కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు నాయకులు తెలిపారు. చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, ఒక మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేతపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మండల అధ్యక్షులు సత్యనారాయణగౌడ్, జల్లు నారాయణ, నారాయణరెడ్డి, ఏటూరి కురుమయ్య, రాజవర్ధన్‌రెడ్డి, కృష్ణయ్యగౌడ్, మంగదొడ్డి బాలకృష్ణ, శేఖర్, సురేష్, శేఖర్‌రెడ్డి, బండారి విష్ణు, గద్దల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలి: జలసాధన కమిటీ

కోయిలకొండ:సెప్టెంబర్ 09 విజన్ ఆంధ్ర ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని మండల జలసాధన కమిటీ కన్వీనర్ గార్లపాడు కే. వెంకట్రాములు ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం గార్లపాడు గ్రామ స్టేజీ వద్ద కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుల సాధన కోసం ఉద్యమానికి శ్రీకారం చుట్టేందుకు సిద్ధమవుతున్నామని, అందుకోసం మండల కేంద్రమైన కోయిలకొండలో కరపత్రాలను పంపిణీ చేసినట్లు తెలిపారు.

**డిండికి నీటి తరలింపును అడ్డుకోవాలి**

ఉమ్మడి పాలమూరు జిల్లా అన్యాయానికి గురికాకుండా, సాగునీటికి కొదవ లేకుండా ఉండాలంటే పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ నీటిని డిండి లిఫ్ట్ పేరుతో నల్గొండ జిల్లాకు తరలించే ప్రయత్నం జరుగుతోందని, దీనిని తక్షణమే అరికట్టాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.

### తక్షణమే డిండి లిఫ్టు ఆపాలి

### మండల జలసాధన కమిటీ కన్వీనర్ కే. వెంకట్రాములు డిమాండ్

పార్టీలకతీతంగా పోరాడాలి

మహబూబ్‌నగర్ జిల్లాలో సాగుకు యోగ్యమైన భూములు ఎక్కువగా ఉన్నాయని, కృష్ణానది జిల్లాలో 300 కిలోమీటర్లు ప్రవహిస్తున్నప్పటికీ సాగునీటి కల్పనలో వివక్షకు, అన్యాయానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల అలసత్వం వల్ల ప్రాజెక్టులు శాశ్వత పెండింగ్ ప్రాజెక్టులుగా మిగిలిపోతున్నాయని విమర్శించారు. జిల్లా ప్రజాప్రతినిధులు పార్టీలకతీతంగా కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో మండల జలసాధన కమిటీ నాయకులు వెంకట్రాంరెడ్డి, రాజిరెడ్డి, కనకయ్య, కృష్ణ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, గాజుల మొగులయ్య, బాలు యాదవ్, జంగం ఆంజనేయులు, రఘు నాయక్, నాగన్న, కావలి గోపి తదితరులు పాల్గొన్నారు.

# కోయిలకొండ మండలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశాం

### - కాంగ్రెస్ నాయకుల తీరుపై బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణయ్య ఆగ్రహం

### - ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్



కోయిలకొండ (విజన్ ఆంధ్ర): ?పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి నేతృత్వంలో కోయిలకొండ మండలంలో సాధించిన ప్రగతిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు సోయి లేకుండా మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

??కేసులకు భయపడేది లేదుపార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం కోసం ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే, కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక రాజకీయం చేస్తూ పోలీసులతో కేసులు నమోదు చేయించారని ఆయన ఆరోపించారు. ఇటువంటి బెదిరింపు చర్యలకు, అక్రమ కేసులకు తాము భయపడేది లేదని తేల్చిచెప్పారు.?అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? ?గత ప్రభుత్వ హయాంలో మిషన్ భగీరథ పథకం ద్వారా మండలంలోని ప్రతి ఇంటికీ తాగునీరు అందించిన ఘనత బీఆర్ఎస్ కే దక్కుతుందని కృష్ణయ్య స్పష్టం చేశారు. గిరిజన తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా మార్చి తండాల రూపురేఖలు మార్చామని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తన పాలనలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో చేసిన అభివృద్ధిపై మాట్లాడే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదని, దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు. రాబోయే రోజుల్లో మండలంలోని 62 బూత్‌ల నుంచి 20 వేల భారీ మెజార్టీతో రాజేందర్ రెడ్డిని గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

??ఈ విలేకరుల సమావేశంలో మాజీ జడ్పీటీసీ విజయభాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శశికళ భీంరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్ రెడ్డి, నాయకులు సంఘలోనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బి. రవి, మల్లయ్య యాదవ్, గద్దెగూడెం నవీన్, సర్పంచులు హరిసింగ్, వాసు రాథోడ్, కాంతమ్మ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# 48వ చాతుర్మాస మహోత్సవాలలో పాల్గొన్న టిజిఎస్ జిడిసిఎఫ్ఎల్- చైర్మన్ సరిత తిరుపతయ్య

ధరూర్ సెప్టెంబర్ 9 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలోని పెద్ద చింతరేవుల గ్రామంలో 15వ శతాబ్దం నాటి వ్యాసరాయల వారి కాలంలో స్వయంభూగా వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో జరుగుతున్న 48వ చాతుర్మాస మహోత్సవాలలో గద్వాల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, రాష్ట్ర గొర్రెలు, మేకలు ( టిజిఎస్ జిడిసిఎఫ్ఎల్)
చైర్పర్సన్ సరిత తిరుపతయ్య పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఆద్య మాధ్వాచార్యులచే ఆమెతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృతం, విశేష సుగంధ ద్రవ్యాలతో ఆంజనేయ స్వామి వారికి అభిషేకం, అర్చనలు చేశారు. సరిత తిరుపతయ్య వరుణ యాగంలో పాల్గొన్నారు.
అనంతరం ఉడిపి పలిమార్ మఠ పీఠాధిపతులు శ్రీ 1008 శ్రీ విద్యాధీశ తీర్థ శ్రీపాదుల వారు, శ్రీ 1008 శ్రీ విద్యారాజేశ్వర తీర్థ శ్రీపాదుల వారి దివ్య సన్నిధిలో శాస్త్రోక్తంగా జరిగిన సుదర్శన చక్ర మండల పూజలో పాల్గొన్నారు. శ్రీకృష్ణుని దివ్యాయుధమైన సుదర్శన చక్రానికి పీఠాధిపతులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు.
అనంతరం పీఠాధిపతులు సరిత తిరుపతయ్య కి పట్టు వస్త్రాలు సమర్పించి సత్కరించారు. స్వామీజీలు ఆమె వెంట వచ్చిన కార్యకర్తలకు, భక్తులకు తీర్థ ప్రసాదాలు, మంత్రాక్షతలు, ఫలాలు పంపిణీ చేశారు. వేద పండితులు భక్తులందరికీ వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ జరిగింది.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు, సర్పంచ్ లు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# కొలన్ హన్మంత్‌రెడ్డి మాతృమూర్తి మృతి

బాచుపల్లి సెప్టెంబర్ 9 (విజన్ ఆంధ్ర: నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి మాతృమూర్తి బుధవారం మృతి చెందారు. ఆమె మృతి పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, కొలన్ హన్మంత్‌రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. హొమృతురాలి భౌతికకాయాన్ని సందర్శించిన మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఉజ్జ్వల్ యాదవ్, నర్సారెడ్డి భూపతిరెడ్డి, మేడ్చల్ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కావలి చంద్రయ్య తదితరులు కొలన్ హన్మంత్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. హొఈ సందర్భంగా మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని నాయకులు ప్రార్థించారు. ఆమె మృతి పట్ల పలువురు నాయకులు, కార్యకర్తలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

# గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

**గణేష్ మండపాల దగ్గర సీసీ కెమెరాను ఏర్పాటు చేసుకోవాలి**

**- సీఐ ఓడి రమేష్**

కొత్తకోట సెప్టెంబర్ 9 (విజన్ ఆంధ్ర): కొత్తకోట :గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా భక్తిశ్రద్దలతో జరుపుకోవాలని, ప్రతి మండపం దగ్గర సీసీ కెమెరాను ఏర్పాటు చేసుకోవాలని, మండపాల వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని సీఐ ఓడి రమేష్ అన్నారు. బుధవారం జిల్లా కొత్తకోట పోలీస్ స్టేషన్లో ఎస్సై విక్రమ్ తో కలిసి గణేష్ ఉత్సవాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ మండపాల దగ్గర డిజే పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. డిజేలకు అనుమతి లేదని నిబంధనలు ఎవరైనా ఉల్లంగిస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గణేష్ మండపాల దగ్గర ఫైర్ కు సంబందించిన వస్తువులను అందుబాటులో ఉంచుకోవాలని గణేష్ నిమజ్జనం వివరాలు కచ్చితంగా పోలీస్ స్టేషన్లో ఇవ్వాలని అన్నారు. ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మండపాల దగ్గర పెట్టె సౌండ్ సిస్టమ్ వల్ల పక్కవారికి ఇబ్బందులు కలగకుండా చూడాలని కాలనిలో వాహనాలకు తీవ్ర ఇబ్బందులు ఉంటాయని గణేష్ లను ఖాళీ స్థలలో పెట్టాలని రోడ్ల మీద పెట్టి వాహనాలకు ఇబ్బందులు కలిగించొద్దని హెచ్చరించారు. గణేష్ నిమజ్జనం పూర్తి అయ్యేవరకు పోలీసులకు నిర్వాహకులు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవాల కమిటీ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ఎమ్మెల్యే పై కేసు నమోదు చేయాలని పోలీసులకు బిఆర్ఎస్ నేతలు డిమాండ్

గోపాల్ పేట సెప్టెంబర్ 09 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి పై అనుచిత వాక్యాలు చేసిన షాద్ నగర్ ఎశ్రీఖ పై కేసునమోదు చేయాలని కోరుతూ గోపాలపేట ఉప్పు చేయడం జరిగింది కార్యక్రమంలో గోపాలపేట మండల రైతు బంధు అధ్యక్షుడు తిరుపతి యాదవ్ గోపాలపేట టౌన్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్ మాజీ జఅంవ ఎంపీపీ చంద్రశేఖర్ మాజీ సర్పంచులు శ్రీనివాసులు ఏసోబు మాజీ కో ఆప్షన్ సభ్యులు మొహమ్మద్ మతీన్ జహంగీర్ ఓంకార్ మన్యం నాయక్ చాకలి పల్లి నాగరాజు గౌడ్ కొంకలి రామస్వామి బోయ శ్రీను తదితరులు పాల్గొన్నారు




# జిల్లా వి 108 ఏ గవర్నర్ చేతుల మీదుగా చెక్కులు, దోతీలు అందజేత

మక్తల్, సెప్టెంబర్ 9 విజన్ ఆంధ్ర : వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు ప్రతిష్టాత్మకంగా వాసవి మాత ఆశీస్సులతో వాసవి మాత జయంతి కానుకగా 380 రూ. లు చెల్లించి వాసవి క్లబ్ సభ్యునిగా నూతన మెంబర్షిప్ తో దోతి బహుమతి గా వాసవి క్లబ్ ఇంటర్ నేషనల్ వారు ప్రకటించటం జరిగింది. అందులో భాగంగా బుధవారం నాడు
జిల్లా వి 108 ఏ గవర్నర్ కలిమి చెర్ల రమేష్ సార్ మక్తల్ విచ్చేసి, మక్తల్ వాసవి క్లబ్ నూతన మెంబెర్ షిప్ వారికి 50 దోతీలను,డాన్ టూ డస్క్, సరస్వతి పథకం చెక్కుల ను జిల్లా వి 108 ఏ గవర్నర్ కలిమి చెర్ల రమేష్ సార్ మరియు కాబినేట్ ట్రెజరర్ చిదిరె శ్రీనివాస్ సార్ తో కలిసి వాసవి క్లబ్ అధ్యక్షులు మేడిశెట్టి హరికృష్ణకు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి హరికృష్ణ మాట్లాడుతూ... అమ్మ వారి ఆశీస్సులతో జిల్లా వి 108 ఏ గవర్నర్ కల్మిచర్ల రమేష్ సార్ ప్రోత్సాహంతో ఈ 2026 సంవత్సరం వాసవి క్లబ్ సేవలను చేస్తున్నామని, అలాగే మక్తల్ వాసవి క్లబ్ పెద్దల సహకారం, సలహాలు సూచనలతో ఈ సంవత్సరం వాసవి క్లబ్ సేవలను మక్తల్ మరియు వరినర గ్రామాలలో నోట్ బుక్, పలకలు, పెన్నులు, బీదలకు చీరలు, అనాధలకు బకెట్లు, మొదలగునవి అందరి సహాయ సహకారాలతో చేస్తున్నామని, గవర్నర్ కు, ఆర్ సి, జెడ్ సి, మక్తల్ వాసవి క్లబ్ పెద్దలకు, సహాయ, సహకారాలు అందించిన సభ్యులకు,వాసవి క్లబ్ కార్యదర్శి, కోశాధికారులకు పేరుపేరునా మక్తల్ వాసవి క్లబ్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.



# శివంపేట్ నక్షబాట సమస్యకు పరిష్కారం దిశగా అధికారుల చర్యలు

- **207 సర్వే నంబర్‌లో రెవెన్యూ అధికారుల సర్వే..**
- **జేసీబీతో నక్షబాట సరిహద్దుల గుర్తింపు**
- **రైతుల్లో హర్షం.. శాశ్వతంగా రాకపోకల మార్గం కల్పించాలని విజ్ఞప్తి**

చౌటకూర్ సెప్టెంబర్ 09 (విజన్ ఆంధ్ర ):- చౌటకూర్ మండలం పరిధిలోని శివంపేట గ్రామంలో 207 సర్వే నంబర్‌కు సంబంధించిన నక్షబాట సమస్య పరిష్కారం దిశగా అధికారుల చర్యలు ప్రారంభమయ్యాయి. నక్షబాటను గుర్తించి రైతులకు రాకపోకల సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామస్తులు, రైతులు గత మూడు నెలలుగా అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో పలుమార్లు వినతిపత్రాలు సమర్పించడంతో పాటు మంత్రివర్యుల దృష్టికి కూడా సమస్యను తీసుకెళ్లినట్లు రైతులు తెలిపారు. గతంలో నక్షబాటకు సంబంధించిన సర్వే నిర్వహించేందుకు అధికారులు ప్రయత్నించినప్పటికీ వర్షాల ప్రభావంతో పనులు నిలిచిపోయాయి. దీంతో సర్వే ప్రక్రియ ఆలస్యమైంది. తాజాగా బుధవారం రెవెన్యూ అధికారులు 207 సర్వే నంబర్‌లో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు. నక్షబాటకు సంబంధించిన హద్దులు, మార్గాన్ని పరిశీలించి జేసీబీ సహాయంతో సరిహద్దులను గుర్తించే ప్రక్రియ చేపట్టారు.రైతుల వ్యవసాయ భూములకు వెళ్లేందుకు సరైన రాకపోకల మార్గం లేక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో అధికారులు చేపట్టిన సర్వేకు ప్రాధాన్యత ఏర్పడింది. నక్షబాట పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే రైతులు వ్యవసాయ పనులకు వెళ్లడంతో పాటు పంటలను పొలాల నుంచి బయటకు తరలించేందుకు సౌకర్యంగా ఉంటుందని రైతులు తెలిపారు.నక్షబాట సమస్యను పరిష్కరించాలని కోరుతూ గతంలో మంత్రివర్యులను కలిసి వినతిపత్రాలు అందజేసినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. సమస్యను పరిశీలించి పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో తాజాగా రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించడం పట్ల రైతులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.గత మూడు నెలలుగా కొనసాగుతున్న సమస్య పరిష్కారం దిశగా అడుగులు పడటంతో తమకు న్యాయం జరుగుతుందనే నమ్మకం ఏర్పడిందని రైతులు తెలిపారు. నక్షబాటను నిబంధనల ప్రకారం పూర్తిస్థాయిలో గుర్తించి, రైతులకు శాశ్వతంగా రాకపోకల మార్గం అందుబాటులోకి తీసుకురావాలని వారు అధికారులను కోరారు.తమ సమస్యపై స్పందించి సర్వే నిర్వహించిన రెవెన్యూ అధికారులకు, సమస్య పరిష్కారం కోసం చొరవ చూపిన మంత్రివర్యులకు శివంపేట్ గ్రామస్తులు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు. నక్షబాట సమస్య పూర్తిగా పరిష్కారమై రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాకపోకల సౌకర్యం కల్పించాలని వారు ఆకాంక్షించారు.



# మృతుని కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం

చారకొండ,సెప్టెంబర్ 9(విజన్ ఆంధ్ర)మండలంలోని జేపల్లి గ్రామపంచాయతీ పరిధికి చెందిన మాదుగుల గెల్వయ్య ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నేత, వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు మృతుని కుటుంబాన్ని పరామర్శించి, తనవంతు బాధ్యతగా రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ.. గెల్వయ్య మృతి కుటుంబానికి తీరని లోటని, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.బాధిత కుటుంబానికి భవిష్యత్‌లోనూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జూపల్లి గ్రామ సర్పంచ్ జగపతి,జేపల్లి ఉపసర్పంచ్,మాజీ సర్పంచ్ బాలేమియా,వంకేశ్వరం మధు, దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ వంకేశ్వరం రమేష్,బీఆర్ఎస్ నాయకులు మాదుగుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం – కేసు నమోదు



కొత్తకోట సెప్టెంబర్ 09 (విజన్ ఆంధ్ర): కొత్తకోట: కొత్తకోట పట్టణ కేంద్రనికి చెందిన యువతి అదృశ్యమైన ఘటన వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణ కేంద్రంలోని చోటుచేసుకుంది. ఎస్సై ఎం విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణ లోని రాఘవేంద్ర కాలానికి చెందిన పావని సహదేవుడు దంపతులకు చెందిన సాయి ప్రీతి (20) మహబూబ్నగర్లో నవోదయ నర్సింగ్ కాలేజీలో ప్రథమ సంవత్సరం చదువుతుంది రోజు మాదిరిగానే కాలేజీకి వెళ్లి తిరిగి వచ్చేదని కాగా ఈనెల ఏడవ తేదీన ఇంటి నుండి కాలేజీకి వెళ్లి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులకు అనుమానం వచ్చి ఫోన్ చేయగా నేను పెళ్లి చేసుకున్నాను అని చెప్పి ఫోన్ కట్ చేసిందని అందుకు తల్లిదండ్రులు కాలేజీకి వెళ్లి విచారించగా కాలేజీకి రాలేదని చెప్పడంతో తమ బంధువుల ఇళ్ల దగ్గర ఇంత వెతికిన ఆచూకీ లభించలేదని అందుకు తల్లి పావని పోలీస్ స్టేషన్ వెళ్లి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రం తెలిపారు.

## కవ్వాల్ టైగర్ జోన్ ఎత్తివేయాలి

**-ఎమ్మెల్యే అసెంబ్లీలో తీర్మానం పెట్టాలి**

**- భూమచారి నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన బీజేపీ శ్రేణులు**

19వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక జన్నారం, సెప్టెంబర్ 09 (విజన్ ఆంధ్ర) : కవ్వాల్ టైగర్ జోన్ ఎత్తివేయాలని జన్నారం మండలకేం ద్రంలోని అంబేద్కర్ విగ్రహ్హం వద్ద పోనకల్ గ్రామా నికి చెందిన సామాజిక కార్యకర్త శ్రీరాముల భూమ చారి చేపట్టిన రిలే నిరాహార దీక్ష బుధవారం నాటి కి19వ రోజుకు చేరుకుంది. సందర్భంగా దీక్షా శిబి రాన్ని బీజేపీ నాయకులు సందర్శించి తమ సంఘీ భావం తెలిపారు.అనంతరం బీజేపీ మండల అధ్య క్షులు మధుసూదన్ రావు మాట్లాడుతూ క వ్వాల్ టైగర్ జోన్‌ను ఎత్తివేయాలని కోరుతూ కాం గ్రెస్ ఎమ్మెల్యే అసెంబ్లీలో తక్షణమే తీర్మానం ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరే క విధానాలపై ఈ పోరాటాన్ని మరింత తీవ్రం చేస్తా మని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సి ల్ సభ్యుడు కొంతం శంకరయ్య, రాష్ట్ర ఎగ్జిక్యూటి వ్ మెంబర్ అజ్మీరా బద్రి నాయక్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు బెడద గోపాల్, జిల్లా నాయ కుడు సంతోష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు పిట్ట రాజారావు, బిపోనకల్ ఉపసర్పంచ్ అప్పల జలపాతి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వడ్డేపల్లి ఎంఈఓ నర్సింహులు సస్పెన్షన్

**- రిజిస్ట్రేషన్ లేని పాఠశాల నిర్వహణకు అనుమతి..**

**- విద్యార్థుల రికార్డుల బదిలీలో నిర్లక్ష్యంపై చర్యలు**

వడ్డేపల్లి : విజన్ ఆంధ్ర పత్రిక సెప్టెంబర్ 9 : జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) నర్సింహులును సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. రిజిస్ట్రేషన్ లేకుండా ఓ పాఠశాలను విద్యార్థులతో నిర్వహించేందుకు అనుమతి ఇవ్వడం, విద్యార్థుల విద్యా, బోనఫైడ్ రికార్డుల బదిలీలో నిర్లక్ష్యంపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

పాఠశాల మార్పు జరిగినప్పటికీ విద్యార్థుల రికార్డులు కొత్త పాఠశాలకు సక్రమంగా బదిలీ కాలేదని పలువురు తల్లిదండ్రులు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో విద్యార్థుల చదువులు, బోనఫైడ్ వివరాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఫిర్యాదులు అందినట్లు పేర్కొన్నారు.

ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని పాఠశాల రిజిస్ట్రేషన్, విద్యార్థుల విద్యా రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై విచారణ జరిపి చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఎంఈఓ నర్సింహులు సస్పెన్షన్‌ను కలెక్టర్ స్వయంగా వెల్లడించడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన విద్యా రికార్డుల విషయంలో అధికారులు నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం




**విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ**

**యువతతోనే పర్యావరణ పరిరక్షణలో మార్పు సాధ్యం : కళాశాల ప్రిన్సిపాల్ శార్వాణి**

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), సెప్టెంబర్ 9 : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు కల్వకుర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీపాద శర్వాణి అధ్యక్షతన పర్యావరణ పరిరక్షణ క్లబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు సహజసిద్ధంగా తయారు చేసిన మట్టి గణపతి విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా విగ్రహాల దాత, కల్వకుర్తి పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు బావండ్ల మధును శాలువాతో ఘనంగా సత్కరించారు. వినాయక చవితి సందర్భంగా రసాయన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను పూజించాలని నిర్వాహకులు సూచించారు.

యువతతోనే మార్పు సాధ్యం

మార్పు అనేది యువత నుంచే ప్రారంభం కావాలనే ఉద్దేశంతో విద్యార్థులకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం ద్వారా సమాజంలోనూ మార్పు తీసుకురావచ్చని పేర్కొన్నారు.

రసాయన విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు

ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీపాద శర్వాణి మాట్లాడుతూ గణపతి విగ్రహాల తయారీలో రసాయన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వంటి పదార్థాలను ఉపయోగించడం వల్ల నిమజ్జనం సమయంలో అవి నీటిలో కలిసిపోయి పర్యావరణానికి హాని కలిగిస్తాయని తెలిపారు. వీటి ప్రభావంతో మానవులు, జంతువులు, వన్యప్రాణులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. ప్రజలు ఇప్పటికైనా పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించి మట్టి గణపతులను పూజించాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో కళాశాల ఉప ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ గౌడ్, అకాడమిక్ సమన్వయకర్త డాక్టర్ రాజు, పర్యావరణ పరిరక్షణ క్లబ్ సమన్వయకర్త డాక్టర్ శ్రీమతిభాయ్, జాతీయ సేవా పథకం సమన్వయకర్తలు డాక్టర్ పాపయ్య యాదవ్, శ్రీనివాస్ గౌడ్, శ్యాంసుందర్, డాక్టర్ శ్రీనివాస్, చంద్ర ప్రకాష్‌రావుతో పాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఫామ్‌హౌస్ ముట్టడి..

**- ఎర్రవల్లిలో చావు డప్పుతో కాంగ్రెస్ శ్రేణుల నిరసన**

గోపాల్ పేట్ సెప్టెంబర్ 09 (విజన్ ఆంధ్ర) : ప్రధాన ప్రతిపక్ష నేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌ను మంగళవారం ముట్టడించి కాంగ్రెస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశాయి. ప్రజా సమస్యలపై స్పందించకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కేసీఆర్ తీరును నిరసిస్తూ చావు డప్పు కొట్టారు. ప్రజల సమస్యలను పట్టించుకోని బీఆర్ఎస్ అధినేత తీరును ఎండగడుతూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేసే ముందు బీఆర్ఎస్ హయాంలో జరిగిన పాలనను గుర్తు చేసుకోవాలని నాయకులు సూచించారు.

స్పీకర్‌ను, ఆయన కుటుంబ సభ్యులను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన తాతా-మధును చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాతా మధుపై తగిన చర్యలు తీసుకోవడంతోపాటు శాసనమండలి సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థల గౌరవాన్ని కాపాడేందుకు ఇలాంటి



వ్యవహారాలను ఉపేక్షించకూడదని స్పష్టం చేశారు. అనంతరం నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు.

ఈ కార్యక్రమంలో వనపర్తి ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ రాజ్‌కుమార్, ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంకి వెంకటేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుబీమా పథకం పునరుద్ధరణ

## - రైతులు పంట వివరాలు నమోదు చేసుకోవాలి
## - మండల వ్యవసాయ అధికారిని శ్రీదేవి



మెదక్ /రేగోడ్ సెప్టెంబర్ 09(విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రైతుబీమా పథకాన్ని పునరుద్ధరణ చేసినట్లు రేగోడ్ మండల వ్యవసాయం అధికారిని శ్రీదేవి తెలిపారు.మండల రైతులు ఆగస్టు నెల 14, 2026 నుండి ఆగస్టు 14 తర్వాత చనిపోయిన రైతులకు రైతు బీమా వర్తిస్తుందని తెలిపారు.రైతు బీమా వర్తించడానికి 1. 2025-26 లో ౫×జ ×ణ ప్రవఅవతీశ్రీవ ఖఎఱ ఉండాలి. 2.రైతు వయస్సు 18 నుండి 59 ఏళ్ల మధ్య లో ఉండాలి. 3.ఆగస్టు 14, 1967 నుండి ఆగస్టు 14 2008 మధ్యలో పుట్టి ఉండాలి కావున ఆగస్టు 13 తర్వాత చనిపోయిన రైతులు రైతు బీమా పథకం అప్లై చేసుకోవాలని అన్నారు.

పంట నమోదు

డిజిటల్ క్రాప్ సర్వేలో భాగంగా ప్రతి గ్రామానికి ఒక వాలంటీర్ ను ఏర్పాటు చేయటం జరిగిందని,వాలంటీర్ రైతు పొలాల వద్దకు వచ్చినపుడు పంట వివరములు నమోదు చేయించుకోవాలని రైతులను మండల వ్యవసాయ అధికారిని శ్రీదేవి కోరారు.రైతులు నమోదు చేసిన ప్రకారం వారి ధాన్యం కొనుగోలు చేయటం జరుగుతుందని తెలియచేశారు.

# దేవాలయం కూల్చివేత

## - గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితి
## - సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు

సంగారెడ్డి డెస్క్ విజన్ ఆంధ్ర, సెప్టెంబర్ 9: పాత కాలం నాటిగా ఉన్న పోచమ్మ దేవాలయాన్ని కొందరు జేసీబీ సహాయంతో వాటిని పూర్తిగా దగ్గర ఉండి కూల్చి వేసిన సంఘటన సంగారెడ్డి జిల్లా కంది గ్రామం లక్ష్మీ నగర్ కాలనీలో చోటు చేసుకుంది. గ్రామంలో నర్సింలు అనే వ్యక్తి అదే పోచమ్మ దేవాలయానికి స్థానికంగా పూజారిగా ఉంటూ వస్తున్నాడు. రెండు నెలల క్రితం అతడు అనారోగ్యంతో చనిపోయాడు. అయితే నర్సింలుకు కొంతమంది హిజ్రాలు ఆర్థికంగా గతంలో సహాయం చేశారు. అతని చనిపోయినప్పుడు కూడా వారే దగ్గరుండి అంత్యక్రియలు చేసినట్లు స్థానికంగా తెలిసింది. ఈ నేపథ్యంలో నర్సింలుకు గతంలో ప్రభుత్వం లక్ష్మీ నగర్ కాలనీలో 100 గజాల స్థలాన్ని కేటాయించింది. అయితే నర్సింలు మృతి అనంతరం కొందరు హిజ్రాలు వారి కుటుంబానికి కొద్ది రోజుల క్రితం మరో రూ.5 లక్షలు ఇచ్చి ఆ భూమిని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలోనే బుధవారం వారంతా కలిసి ఒక జెసిబిని తీసుకొచ్చి అక్కడున్న ఇంటి తోపాటు పోచమ్మ దేవాలయాన్ని కూడా పూర్తిగా నేలమట్టం చేశారు. విషయం తెలుసుకున్న స్థానికులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది. రంగంలోకి దిగిన పోలీసులు అసలు కారణాలు ఇతర విషయాలపై దర్యాప్తు ప్రారంభించారు. అయితే ఈ కూల్చివేతలకు కారణమైన హిజ్రాలను, ఇతర వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు



# పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రజల భాగస్వామ్యంతో కృషి చేయాలి

**- కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

**9వ రాష్ట్రీయ పోషణ్ మాహ్-2026 పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

మహబూబ్ నగర్ : జిల్లాలో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రజల భాగస్వామ్యంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు.

బుధవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో 9వ రాష్ట్రీయ పోషణ్ మాహ్--2026 పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నెల రోజుల పాటు నిర్వహించనున్న పోషణ్ మాహ్ కార్యక్రమాలను జిల్లాలో విజయవంతంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలపై ప్రజల్లో సామాజిక బాధ్యత, సామూహిక యాజమాన్య భావనను పెంపొందించాలన్నారు.

చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మెరుగైన పోషకాహారం అందించడంతో పాటు పిల్లల ఆరోగ్యం, ఎదుగుదల, ప్రారంభ దశలోనే సరైన పోషణ, మానసిక వికాసానికి అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలను పోషణ, సంరక్షణ, బాల్య వికాసానికి కీలక వేదికలుగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు.

"హమారీ అంగన్‌వాడీ, హమారీ జిమ్మేదారీ" (మన అంగన్‌వాడీ.. మన బాధ్యత) అనే ప్రధాన ఇతివృత్తంతో ఈ ఏడాది పోషణ్ మాహ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆహార వైవిధ్యం, తగినంత ప్రొటీన్ తీసుకోవడం, అంగన్‌వాడీ కేంద్రాల్లో తాజా వేడిగా వండిన భోజనం అందించడం, సామాజిక యాజమాన్యం--జవాబుదారీతనం, బాల్య వికాసానికి పోషణ--ప్రారంభ ప్రేరణ, ప్రధానమంత్రి మాతృ వందన యోజన (పీఎంఎంవీవై) ద్వారా తల్లి ఆరోగ్యానికి అందించే నగదు బదిలీలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు విస్తృత కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలను భాగస్వాములను చేస్తూ పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, డి.ఆర్.ఓ ఎ.నిర్మల, ఆర్.డి.ఓ నవీన్, జెడ్.పి.సి.ఈ.ఓ డి. పి.ఓ వెంకటరెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జరీనాబేగం, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి గంప శ్రీనివాస్, డి.పి.ఆర్.ఓ పి.శ్రీనివాస్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నటరాజ్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జ్ఞాన భారత్ మిషన్ కార్యక్రమాన్ని సేకరించిడిజిటలైజ్ చేయడం జరుగుతుంది తిరిగిసేకరించినజనాల్లో పెట్టడం జరుగుతుంది



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 09 సెప్టెంబర్ (విజన్ ఆంధ్ర) : భారతదేశంలోని ప్రాచీన, అరుదైన తాళపత్రాలు, చేతిరాత ప్రతులు, పాండులిపులు మరియు ఇతర సాంప్రదాయ జ్ఞాన వనరులనునంరక్షించడం, డిజిటలైజ్ చేయడం మరియుప్రజలకుఅందుబాటులోకితీసుకురావడం లక్ష్యంగా జ్ఞాన భారత్ మిషన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని జిల్లాలోని ప్రజల వద్ద నుండి ఇలాంటివి వాటిని సేకరించి డిజిటలైజేషన్ చేసి మళ్లీ తిరిగి ఇవ్వడం జరుగుతుందనీ ఎవరి వద్దనైనా ఉంటే కలెక్టర్ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ రెవెన్యూ కార్యాలయంలో అందజేయాలని జిల్లా అదనపుకలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్ ఒక ప్రకటన తెలిపారు. జ్ఞాన భారత్మ్ మిషన్ గేమ్ భారత మిషన్అనేదిభారతదేశంలోని ప్రాచీన, అరుదైన మరియువిలువైనమాన్యుస్క్రిప్టులు (తాళపత్రాలు, చేతిరాత ప్రతులు, పాండులిపులు) మరియు ఇతర సాంప్రదాయ జ్ఞాన వనరులనునంరక్షించడం, డిజిటలైజ్ చేయడం మరియు ప్రజలకుఅందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా భారత ప్రభుత్వం చేపట్టిన జాతీయ స్థాయి కార్యక్రమమని, భారతదేశంలో వేల సంవత్సరాలుగా వివిధ భాషలు, లిపులు మరియు ప్రాంతాల్లో భద్రపరచబడిన గ్రంథాలలో చరిత్ర, సాహిత్యం, వైద్యం, విజ్ఞానం, ఖగోళశాస్త్రం, తత్వశాస్త్రం, కళలు, సంస్కృతి మరియు సంప్రదాయ జ్ఞానం వంటి అనేకరంగాలకుసంబంధించినఅమూల్యమైన సమాచారం ఉంది. ఈ జ్ఞాన సంపదను శాస్త్రీయ పద్ధతుల్లో సంరక్షించడం మిషన్ యొక్క ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ మిషన్‌లో భాగంగా మాన్యుస్క్రిప్టుల గుర్తింపు, జాబితా తయారీ, సంరక్షణ, డిజిటలైజేషన్, మెటాడేటా తయారీ మరియు డిజిటల్ రూపంలోఅందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తద్వారా దేశంలోని ప్రాచీన జ్ఞాన సంపద భవిష్యత్ తరాలకు సురక్షితంగా అందుతుందనీ అన్నారు.

జ్ఞాన భారత్మ్ మిషన్ యొక్క ప్రధాన లక్ష్యం:

భారతదేశపుఅమూల్యమైనమాన్యుస్క్రిప్ట్ వారసత్వాన్ని "సంరక్షణ డిజిటలైజేషన్ -- ప్రాప్యత పరిశోధన" అనే విధానంతో భద్రపరచి, భారతీయ సంప్రదాయ జ్ఞానాన్ని దేశీయంగా మరియు ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని జిల్లాలో ఎవరి వద్దనైనా ఇలాంటి అమూల్యమైన ప్రాచీన సంపద ఉంటే కలెక్టర్ కార్యాలయంలోని అతను కలెక్టర్ రెవెన్యూ ఛాంబర్ లోఅందించాలని ఆమె ఆ ప్రకటనలో తెలిపారు.

# అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న సర్పంచ్‌ల అరెస్ట్

**- సర్పంచ్ ల పెండింగ్ బిల్లు లను వెంటనే విడుదల చేయాలి.**

**- మెదక్ జిల్లా సర్పంచ్ ఫోరం మాజీ ఉపాధ్యక్షులు సుంకే రమేష్**



మెదక్ /రేగోడ్ సెప్టెంబర్ 09(విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లుల కోసం అసెంబ్లీ ముట్టడి చేయడానికి రేగోడ్ మండల సర్పంచ్ లు, పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు వెళ్తున్న క్రమంలో సర్పంచ్ లను ఎస్సై పోచయ్య అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు.ఈ సందర్భంగా మెదక్ జిల్లా సర్పంచ్ ఫోరం మాజీ ఉపాధ్యక్షులు, ఆర్. ఇటిక్యాల మాజీ సర్పంచ్ సుంకే రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాడి దాదాపు మూడు సంవత్సరాలు అవుతున్న ఇంకా మాజీ సర్పంచ్ లు చేసిన పనులకు సంబందించిన బిల్లులు ఇవ్వడం లేదని ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనైన పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వన్ని కోరారు.లేదంటే రానున్న రోజుల్లో రాష్ట్రమంతట ఉద్యమం చేస్తామని ప్రభుత్వన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు బుచ్చయ్య,సర్పంచ్ లు పోలీస్ పట్లోళ్ళ అమర్ సింహ రెడ్డి,సురేందర్,మాజీ సర్పంచ్ నర్సింలు,యువ నాయకులు గురునాథ్ రెడ్డి,ప్రవీణ్ రావు ఉన్నారు.

## కూకట్‌పల్లి పోలీసుల ఆధ్వర్యంలో వినాయక ఉత్సవ నిర్వాహకులకు అవగాహన సదస్సు

కూకట్‌పల్లి (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 10: వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక మండపాల నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్ఆర్‌సీ గార్డెన్స్‌లో జరిగిన ఈ సమావేశంలో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, కూకట్‌పల్లి సీఐ డి. స్వామి గౌడ్, ఎస్ఐలు చంద్రశేఖర్, రవీందర్ రెడ్డి, తుకారం తదితర పోలీసు అధికారులు, వినాయక మండపాల నిర్వాహకులు, ఆర్గనైజర్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి, సీఐ డి. స్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి వినాయక మండపానికి తప్పనిసరిగా పోలీసు అనుమతులు, విద్యుత్ శాఖ అనుమతులు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ఉత్సవాలను నిర్వహించాలని, నిమజ్జన కార్యక్రమాన్ని కూడా ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయాలని కోరారు.

రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ, పోలీసు అధికారులు సూచించిన మార్గదర్శకాలను పూర్తిగా పాటిస్తామని తెలిపారు. వినాయక మండపాల వద్ద భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని, డీజేలు ఏర్పాటు చేయబోమని, అధిక శబ్దం చేసే మైకులు, కలర్ లైట్లు, బ్యాండు మేళతాళాలతో కాకుండా ప్రశాంతంగా ఊరేగింపుగా వెళ్లి నిమజ్జనం నిర్వహిస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు నందు, రోహిత్, రిత్విక్, నాని, జశ్వంత్, అఖిల్, కిషోర్‌తో పాటు పలువురు వినాయక మండపాల నిర్వాహకులు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ పోలీస్ సొసైటీ ఎన్నికల్లో ట్రెజరర్ గా కానిస్టేబుల్ నవీన్

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 10: సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో బుధవారం జరిగిన సొసైటీ ఎన్నికల్లో కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ నుండి ట్రెజరర్ గా కానిస్టేబుల్ నవీన్ ఎన్నికయ్యారు. దీనితో కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ సిబ్బందితోపాటు సైబరాబాద్ పోలీసులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించే దిశగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనతో పాటు గెలుపొందిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పాపిరెడ్డినగర్ శ్రీ వీరాంజనేయ శివాలయంలో భక్తిశ్రద్ధలతో సామూహిక వరలక్ష్మి వ్రతాలు

### - శ్రావణ మాసం సందర్భంగా మహిళల భారీ పాల్గొనికతో ఆధ్యాత్మిక వాతావరణంలో వరలక్ష్మి వ్రతాలు నిర్వహణ

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 10: శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పాపిరెడ్డినగర్ శ్రీ వీరాంజనేయ శివాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ మండపంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని శ్రీ వరలక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు, వ్రతాలు నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణలతో, పూజా కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. వేద పండితులు పరమకుష వేంకటాచార్యులు, గంగాధర్ ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతాన్ని వైదిక పద్ధతిలో నిర్వహించారు. మహిళలు తమ కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యాభివృద్ధి కోసం అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పేర్ని ధర్మరావు, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉట్ల చంద్రారెడ్డి, ప్రభాకర్, పి. శంకర్‌రెడ్డి, లక్ష్మణ్, సత్యనారాయణతో పాటు పలువురు భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం భక్తి, ఆధ్యాత్మికత నడుమ విజయవంతంగా ముగిసింది.

# మహబూబ్ నగర్ జిల్లాలో గుర్తించిన పర్యాటక ప్రాంతాలలో పర్యాటక అభివృద్ధికి తగు చర్యలు

మహబూబ్ నగర్ :మహబూబ్ నగర్ జిల్లాలో గుర్తించిన పర్యాటక ప్రాంతాలలో పర్యాటక అభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు.కోయిల్ కొండ మండలం రాం కొండ ను బెస్ట్ టూరిజం గ్రామం కింద ఫిల్మ్ షూటింగ్ కొరకు అభివృద్ధి ప్రతి పాదనలు,జడ్చర్ల లో హెరిటేజ్ ,టూరిజం ప్లాజా లను ఏర్పాటుకు పి.పి.పి విధానంలో ప్రతి పాదనలు పంపనున్నట్లు రాష్ట్ర శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణి ప్రసాద్ కు తెలియజేశారు.

బుధవారం పర్యాటక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లు, టూరిజం అధికారులతో పర్యాటక అభివృద్ధి, ఫైవ్ స్టార్ హోటళ్ల నిర్మాణం, పర్యాటక ప్రాంతాల వద్ద సౌకర్యాల ఏర్పాటు, సి ఎస్ ఆర్ నిధుల సమీకరణ,జిల్లాలో మూడంచల టూరిజం అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక ,తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

జిల్లాలో టూరిజం అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై జిల్లా కలెక్టర్ వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో టూరిజం ప్రాంతాల అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, తెలిపారు జిల్లాలో. ఈనెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు.పర్యాటక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పర్యాటక ప్రదేశాల సందర్శన,వ్యాస రచన,వకృత్వం,పెయింటింగ్ తదితర పోటీ లు నిర్వహించనున్నట్లు తెలిపారు.

జిల్లాలో టూరిజం నోడల్ అధికారిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జ్ఞాన భారత్ నోడల్ అధికారిగా క్రిస్టినా లను నామినేట్ చేసినట్లు తెలిపారు.

టూరిజం డైరెక్టర్ రంజిత్ నాయక్, కల్చర్, హెరిటేజ్ డైరెక్టర్లు రాష్ట్రస్థాయి నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరుకాగా, జిల్లా నుండి జిల్లా కలెక్టర్ తో పాటు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా టూరిజం అధికారి రాజశేఖర్ రెడ్డి, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# మేరు జాతి మహిళా ఉద్యమకారులకు ఘన సన్మానం

### రైతులు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన భరతక్క, వనజక్కలకు సత్కారం



వరంగల్, తేదీ: ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యమాలకు పురిటిగడ్డగా నిలిచిన నేపథ్యంలో, రైతుల హక్కుల కోసం, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం తమ జీవితాలను పణంగా పెట్టి ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్న మేరు జాతి మహిళా ఉద్యమకారులకు ఘనంగా సన్మానం జరిగింది. ప్రజా ఉద్యమ పోలం సుదర్శన్ రెడ్డి అలియాస్ రామకృష్ణ సతీమణి సింగు చంద్రకళ అలియాస్ భరతక్క, సుదీర్ఘకాలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాల్లో ప్రజా ఉద్యమాల్లో పనిచేసిన పటేల్ సుధాకర్ రెడ్డి సతీమణి పటేల్ వనజ అలియాస్ కాపురి వనజక్కలను ఈ సందర్భంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మేరు కార్పొరేషన్ చైర్మన్ సంగా వెంకటరాజం, వైస్ చైర్మన్ మాడిశెట్టి లక్ష్మీనారాయణ, రాష్ట్ర మేరు సంఘం నాయకులు మునగాల రమేష్, మునగాల రాము, జిల్లా నాయకులు రాయబారు సంతోష్ తదితరులు పాల్గొని వారిని ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా చైర్మన్ సంగా వెంకటరాజం మాట్లాడుతూ…

“మేరు జాతిలో పుట్టి రైతుల హక్కులు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం తమ జీవితాలను, కుటుంబాలను సైతం పణంగా పెట్టి ప్రజా ఉద్యమాల్లో పోరాడిన భరతక్క, వనజక్కలు మేరు జాతి మహిళలకు ఆదర్శప్రాయులు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో, ఎందరో ఉద్యమకారుల త్యాగాల స్ఫూర్తితో మేరు జాతి మహిళలు సామాజిక, రాజకీయ రంగాల్లో ముందుకు రావాలి.

చిన్న జనాభా కలిగిన మేరు కులంలో పుట్టిన మహిళలు ప్రజా ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించడం మేరు జాతికి గర్వకారణం. వారి పోరాట స్ఫూర్తిని తెలంగాణలోని మేరు కులస్తులు, ముఖ్యంగా మేరు మహిళలు ఆదర్శంగా తీసుకుని రాజకీయంగా, సామాజికంగా ఎదగాలి.

భరతక్క, వనజక్కల ప్రజాసేవా స్ఫూర్తి రానున్న తరాలకు ఆదర్శంగా నిలుస్తుంది. వారు ఇకముందు కూడా ప్రజాసేవలో కొనసాగుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, బీసీ వర్గాల సంక్షేమానికి, మేరు జాతి అభివృద్ధికి తమ సేవలను అందించాలి. రానున్న రోజుల్లో ప్రజాక్షేత్రంలో మరింతగా ఎదిగి రాజకీయ రంగంలో రాణించి చట్టసభల్లో అడుగుపెట్టాలని ఆకాంక్షిస్తున్నాను.

ఈ సన్మానం కేవలం ఇద్దరు మహిళా ఉద్యమకారులకు చేసిన సత్కారం మాత్రమే కాదు, తెలంగాణ – ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల్లో ప్రజా ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన మేరు జాతి మహిళల పోరాట స్ఫూర్తికి ఇచ్చిన గౌరవం” అని అన్నారు.

మేరు జాతి మహిళల పోరాట పటిమ, త్యాగం, ప్రజాసేవా స్ఫూర్తిని సమాజం గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

# రైతుల గోడు పట్టించుకోండి.. 18 గంటల విద్యుత్ ఇవ్వండి

### - వంగ రాజేశ్వర్ రెడ్డి

నంగునూరు మండలం సెప్టెంబర్ 09 విజన్ ఆంధ్ర రైతుల గోడు పట్టించుకోండి.. 18 గంటల విద్యుత్ ఇవ్వండి అని వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజకీయాలకు అతీతంగా పోరాడుతూ వారికి అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు.

రైతులకు కనీసం 18 గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం సుమారు 10 గంటల పాటు మాత్రమే విద్యుత్ అందుతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సకాలంలో వర్షాలు కురవకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని, ఈ తరుణంలో పంటలను కాపాడుకోవాలంటే అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరా చేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.రైతులతో కలిసి నిర్వహించిన ర్యాలీలో వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం విద్యుత్ శాఖ ఎస్ఈకి వినతిపత్రం అందజేశారు.సిద్దిపేట పరిసర ప్రాంతాల్లో కాల్వలు అందుబాటులో ఉన్నప్పటికీ చెరువులు, కుంటల్లోకి సాగునీరు చేరకపోవడం దురదృష్టకరమన్నారు. వర్షాభావ పరిస్థితులతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చెరువులు, కుంటలను నీటితో నింపడంతో పాటు అందుబాటులో ఉన్న నీటి వనరులను పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆయన కోరారు. రైతులకు పంటలకు అవసరమైన సమయంలో విద్యుత్ అందించి, ప్రభుత్వం వెంటనే స్పందించి పంటలను కాపాడే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

రైతుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా వారి గొంతుకగా నిలుస్తానని వంగ రాజేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎప్పుడిస్తారు?

**- బకాయిల కోసం విద్యార్థుల ఆందోళన**
**- చింతల్‌లో భాగ్యరథి డిగ్రీ కళాశాల విద్యార్థుల మానవహారం**
**- స్కాలర్‌షిప్‌లు, రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్**

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 9 (విజన్ ఆంధ్ర); ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భాగ్యరథి డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది మానవహారం నిర్వహించారు. ప్రాణహిత ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ ఉద్యమానికి మద్దతుగా చేపట్టిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని బకాయిలను విడుదల చేయాలని నినాదాలు చేశారు. లిలిఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులకు మద్దతు తెలిపారు. ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను సకాలంలో విడుదల చేయాలని కోరారు.

**పేద విద్యార్థులకు ఇబ్బందులు**

డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు సకాలంలో అందకపోవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు రీయింబర్స్‌మెంట్ ఎంతో కీలకమని, బకాయిలు పెండింగ్‌లో ఉండటం వారి చదువులపై ప్రభావం చూపుతోందన్నారు. ఫీజులు చెల్లించలేని పరిస్థితుల్లో విద్యార్థులు, వారి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు. ఆర్థిక కారణాలతో ఏ విద్యార్థి చదువును మధ్యలో నిలిపివేయాల్సిన పరిస్థితి రాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

**కళాశాలల నిర్వహణపైనా ప్రభావం**

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో కళాశాలల ఆర్థిక పరిస్థితిపైనా ప్రభావం పడుతోందని నల్ల జై శంకర్ గౌడ్ తెలిపారు. సిబ్బంది జీతాలు, విద్యా వనరులు, ల్యాబ్‌లు, లైబ్రరీలు, డిజిటల్ విద్యా సదుపాయాలు, ఇతర నిర్వహణ ఖర్చుల విషయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. కళాశాలలకు నిధులు సకాలంలో అందితేనే విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించడం సాధ్యమవుతుందని తెలిపారు.

**విద్యార్థుల భవిష్యత్తుపై దృష్టి పెట్టాలి**

"విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకూడదు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే కళాశాలలకు నిధులు అందేలా శాశ్వత పరిష్కారం చూపాలి" అని నల్ల జై శంకర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులకు స్పష్టమైన కాలపట్టిక రూపొందించి, ప్రతి విద్యా సంవత్సరం విద్యార్థులకు, కళాశాలలకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రాణహిత తరఫున కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బుగ్గ ఆలయంలో దొంగల బీభత్సం

**- సీసీ కెమెరాలు ధ్వంసం.. హుండీకి కన్నం - రూ.40 వేల నగదు అపహరణ.. - వాచ్మెన్ లేకపోవడంపై భక్తుల ఆగ్రహం**

కన్నాల బుగ్గ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. అర్ధరాత్రి ఆలయంలోకి చొరబడిన గుర్తుతెలియని వ్యక్తులు ముందుగా సీసీ కెమెరాలను ధ్వంసం చేసి.. హుండీ తాళాలు పగులగొట్టి అందులోని సుమారు రూ.40 వేల నగదును ఎత్తుకెళ్లారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో చోరీ జరగడం కలకలం రేపింది.

తెల్లవారుజామున ఆలయానికి చేరుకున్న అర్చకులు, సిబ్బంది హుండీ పగిలి ఉండటంతోపాటు సీసీ కెమెరాలు ధ్వంసమై ఉండటాన్ని గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న తాళ్లగురజాల పోలీసులు ఆలయాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. ఆలయ కమిటీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరిసర ప్రాంతాల్లోని అనుమానితుల కదలికలపై నిఘా పెట్టి నిందితుల ఆచూకీ కోసం గాలిస్తున్నారు.

**రెండుమూడేళ్లకోసారి చోరీ!**

బుగ్గ ఆలయంలో చోరీలు పునరావృతం అవుతున్నాయని స్థానిక భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రెండు, మూడు సంవత్సరాలకు ఒకసారి దొంగలు ఆలయాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నా భద్రతా చర్యలు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. రాత్రివేళ ఆలయానికి భద్రత లేకపోవడంతోనే దొంగలకు అవకాశం కలుగుతోందని పేర్కొన్నారు.

**వాచ్మెన్‌ను ఏర్పాటు చేయాలి**

ఆలయానికి రాత్రిపూట ప్రత్యేకంగా వాచ్మెన్‌ను ఏర్పాటు చేయాలని భక్తులు, గ్రామస్తులు దేవదాయశాఖ అధికారులను డిమాండ్ చేస్తున్నారు. ఆలయంలో భద్రతను పటిష్ఠం చేయడంతోపాటు పనిచేసే సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. చోరీకి పాల్పడిన నిందితులను వెంటనే పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అయ్యప్ప ఆలయంలో వైభవంగా ప్రత్యేక పూజలు ఘనంగా మహా అన్నప్రసాద వితరణ



ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 9 (విజన్ ఆంధ్ర) ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో గల అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా నాగేశ్ శర్మ గురుస్వామి చేతుల మీదుగా ఈ ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆర్మూర్ అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని గురుస్వామి ప్రారంభించారు. దాతల వితరణ ఈ అన్నదాన కార్యక్రమానికి గాను పూల ప్రసాద్ 2 టేబుల్ లను అలాగే మునిసిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ నరేందర్ 20 కుర్చీలను దాతలు అందజేశారు. సహృదయంతో స్పందించి వస్తువులను విరాళంగా ఇచ్చిన దాతలను ఘనంగా సన్మానించారు. అయ్యప్ప సేవ సమితి అధ్యక్షులు పుట్టి మురళి మాట్లాడుతూ . మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి హార్దికంగా వస్తు రూపంలో సహకరించిన దాతలు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు ఇలాగే కొనసాగాలని ఆ హర హర కరుణ కటాక్షాలు అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ అయ్యప్ప సేవా సమితి కార్యదర్శి మీసాల రవి కోశాధికారి రాజారెడ్డి నర్సారెడ్డి ముఖ్య అధ్యక్షులు జనార్దన్ గౌడ్ సలహాదారులు దత్తు మీసాల రాజేశ్వర్ ధ్యాగ ఉదయ్ బాల్కొండ రాజు పూల ప్రసాద్ నందు గంగాధర్ గౌడ్ మరియు మున్సిపల్ కౌన్సిలర్లు భూపేందర్ శాల ప్రసాద్ గంగూలీ మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## హనుమంత్ రెడ్డి మాతృమూర్తి సులోచన కన్నుమూత

హనుమంత్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కూన శ్రీశైలం గౌడ్

బాచుపల్లి సెప్టెంబర్ 9 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి మాతృమూర్తి శ్రీమతి సులోచన గారు మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ బాచుపల్లిలోని హనుమంత్ రెడ్డి నివాసానికి చేరుకుని సులోచన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం హనుమంత్ రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సులోచన మృతి కుటుంబానికి తీరని లోటని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

## ప్రభుత్వ కళాశాలలో తెలంగాణ భాష దినోత్సవం.



జన్నారం, సెప్టెంబర్ 09 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ కళాశాలలో తెలంగాణ భాష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కాళోజి నారాయణరావు జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం రోజున జన్నారం మండలకేంద్రంలో వున్న ప్రభుత్వ జూని యర్ కళాశాలలో తెలంగాణ భాష దినోవాన్ని జ రుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎం. విజిత్ కుమార్ మాట్లాడుతూ కాళోజి నారా యణ రావు తుది శ్వాస విడిచే వరకు తన కవి త్వం ద్వారా ప్రజలను చైతన్యం చేసి తెలంగాణ ఉద్యమానికి కర్రగా నిలిచారని 1969 తెలంగాణ తెలుగుదేశం ఉద్యమంలోనూ 2001 నుండి 2014 వరకు జరిగిన తెలంగాణ మలిదశ ఉద్యమంలో నూ ఉద్యమానికి తన కవిత్వం ద్వారా ఊపిరి అం దించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాప కులు బాపూరావు, సాయికుమార్, రవీందర్, నాగే శ్వరరావు, మోహన్, దేవేందర్, శశికళ, కర్ణాకర్, స్వరూప, కుమారస్వామి, శివరాం, అభిలాష్, కొ మురయ్య, అనిత తదితరులు పాల్గొన్నారు.

## వనరానికి అంత్యక్రియలు




ముధోల్:09సెప్టెంబర్. విజన్ ఆంధ్ర. ముధోల్ : మండలంలోని తరోడ గ్రామ శివారు లో ప్రమాదవశాత్తు మృతి చెందిన కొండముచ్చు (కొండెంగ)కు బజరం గ్ దళ్ యూత్ సభ్యులు హిందూ సాంప్రదాయంగా బుధవారం అం త్యక్రియలు నిర్వహించారు.హిందూ సంప్రదాయంలో కొండముచ్చును హనుమంతుని స్వరూపంగా భావిస్తారు. ఈ నేపథ్యంలో మృతి చెందిన కొండముచ్చుకు గ్రామ యువకులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి, శాస్త్రోక్తంగా అంతిమ సంస్కారాలను పూర్తి చేశారు. జంతువుల పట్ల ప్రేమ, కరుణతో పాటు ధర్మనిష్ఠను చాటుకున్న యువకుల చర్యను గ్రామస్తులు అభినందించారు.మూగజీవుల పట్ల ప్రతి ఒక్కరూ మానవత్వంతో వ్యవహరించాలని, వాటి సంరక్షణ కు ముందుకు రావాలని యువకు లు కోరారు.